జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | సోమవారం 4 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 281 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

## అత్యాధునిక దంతవైద్యం కేర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్,మే3(ప్రజాజ్యోతి)



నగరంలో దంత వైద్య రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ "ప్రియాంకాస్ ఇన్ఫినిట్ స్మైల్స్" క్లినిక్ ఘనంగా ప్రారంభమైందని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రీమియం, పేషెంట్ ఫస్ట్, డెంటల్ డెస్టినేషన్, బ్లైండ్స్ కట్టింగ్ ఎడ్జ్ లాంటి అత్యాధునిక ఏఐ సాంకేతికత, నిపుణుల వైద్య పరిజ్ఞానం మరియు అత్యుత్తమ సేవలను ఒకే చోట ఈ క్లినిక్ అందిస్తోందన్నారు. ప్రముఖ దంత వైద్య నిపుణురాలు డా. ప్రియాంక స్థాపించిన ఈ క్లినిక్, ప్రపంచ స్థాయి సేవలను అందించడానికి ప్రత్యేకంగా రూపొందించబడిం దన్నారు. ఇక్కడ అధునాతన కాస్మెటిక్ డెంటిస్ట్రీ, స్మైల్ మేకోవర్స్, రిస్టోరేటివ్ ట్రీట్మెంట్స్, పిల్లల దంత వైద్యం, ప్రివెంటివ్ కేర్ వంటి విభిన్న సేవలు అందుబాటులో ఉన్నాయి. ప్రతి పేషెంట్ కి వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా సేవలు అందించడం ఈ క్లినిక్ ప్రత్యేకత అని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మరికొంతమంది ప్రముఖులు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా డా. ప్రియాంక మాట్లాడుతూ "ప్రియాంకస్ ఇన్ఫినిట్ స్మైల్స్ అనేది కేవలం చికిత్సకే పరిమితం కాదు --- నమ్మకం, సౌకర్యం, ఆత్మవిశ్వాసం కలిగించే అనుభవం. ప్రతి పేషెంట్ ప్రత్యేక శ్రద్ధ తో, అందమైన చిరునవ్వుతో బయటకు వెళ్లేలా చేయడం మా లక్ష్యం" అని అన్నారు.

## ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

### పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని మున్సిపల్ అధికారులు

### తీవ్రమైన దుర్గంధంతో ఇళ్లలో ఉండలేమంటూ స్థానికుల ఆవేదన

కూకట్ పల్లి, మే 03 (ప్రజా జ్యోతి) :



సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ షంషీగూడ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ మజీద్ గల్లి లైన్ బ్లాక్ నెంబర్ 143 నివాస గృహాల మధ్య తీవ్రమైన దుర్గంధంతో ఇళ్లలో ముక్కుమూసుకొని ఉండాల్సిన దుస్థితి నెలకొందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గత మూడు నెలలకు పైగా ఎల్లమ్మ బండ పరిసరాల్లో డ్రైనేజీ లీకేజీలు నిరంతరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే వార్డు, మున్సిపల్ కార్యాలయంలో ఒకటికి, రెండుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల నిర్లక్ష్యం, సిబ్బంది నిర్వాకం శాపంగా మారిందని ఆ డివిజన్ ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. రోడ్లపై చెత్తంతా నెలల తరబడి పేరుకపోవడంతో గాలి వీచిన సమయంలో తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతోందని, అప్పుడు ఇళ్లలో శ్వాస తీసుకోలేని పరిస్థితి ఉందని వాపోతున్నారు. మురికి నీరు కాలనీలో రోడ్లపైనే పొంగి పొర్లుతూ ఉండటం వలన దోమలు, పందులు, స్వైర విహారం చేయడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ దుర్గంధం కారణంగా చిన్నారులు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారని తీవ్రమైన ఆవేదన వ్యకం చేస్తున్నారు. చుట్టు పక్కల వారు సైతం రాత్రి వేళల్లో వచ్చి ఇక్కడి చెత్తను పడేసి వెళ్తున్నారని వాపోతున్నారు. ఈదురు గాలులకు చెత్తంతా ఇళ్లలోకి వస్తుండటం మరింత ఇబ్బందులకు గురి చేస్తుందని పేర్కొంటున్నారు. మున్సిపల్ సంబంధిత పారిశుధ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకవెళ్లినా ప్రయోజనం ఉండటం లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి,ఈ ప్రధాన సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక్కడ సరైన డ్రైనేజీ పైప్‌లైన్ వ్యవస్థ లేకపోవడం, తరచుగా డ్రైనేజీ లీకేజీలు, పూడిక తీయకపోవడం ప్రధాన సమస్యగా ఉంది. స్థానిక ప్రజలు జిహెచ్ఎంసి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించడం లేదని, వెంటనే డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలు

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో మోసం

### -స్వచ్ఛంద సంస్థ ఆధిపత్యం ఎందుకు -నేటి మంత్రుల పర్యటనలను అడ్డుకుంటాం

### -బిజెపి ఫ్లోర్ లీడర్ నాగారం మల్లేశం, కౌన్సిలర్లు

తాండూరు మే 3 ప్రజా జ్యోతి



తాండూరు పట్టణ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో పేదలకు న్యాయం జరగడం లేదని బిజెపి మున్సిపాల్ ఫ్లోర్ లీడర్ (కౌన్సిలర్) నాగారం మల్లేశం 23వ వార్డు కౌన్సిలర్ అంతారం కిరణ్ కుమార్, 33వ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూర్ లో ప్రజా పాలన అనేది కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని గుర్తు చేశారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడంలో పారదర్శకత చూపిస్తామని చెప్పిన ప్రభుత్వ పాలకులు ఒక సంస్థకు అప్పగించడం ఏమిటని ప్రశ్నించా రు. తాండూర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల జాబితాలో ఒకే సామజిక వర్గానికి చెందిన రెండు వందల మందికి పైగా డబుల్ బెడ్ రూమ్ కేటాయింపులో తన నిజ స్వరూపం చూపించారని హెచ్చరించారు. ఏ విధమైన అవకతవకలకు పాల్పడకుండా అందరికీ న్యాయం జరిగేలా ఇళ్ళను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయంలోతాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డిలకు తెలిసే చేస్తున్నారా అనే దానిపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఇట్టి విషయం తేల్చే దాకా ఊరుకోబోమని హెచ్చరించారు. అలాగే నేడు మంత్రుల పర్యటనను కూడా అడ్డుకుంటామని హెచ్చరించారు. అదేవిదంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత కేంద్ర మంత్రి డాక్టర్ కిషన్ రెడ్డిని అవమానిస్తూ హేళన చేస్తూ మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకొని వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఫుట్ పాత్ ఆక్రమణలకు అడ్డాగా కేఎల్ఆర్

### చర్యలు తీసుకోవాల్సిన అధికారుల మీనమేషాలు..రోడ్లపైనే పార్కింగ్

### రాకపోకలకు ఇబ్బంది పడుతున్న వాహనదారులు

మేడ్చల్, మే 3 (ప్రజాజ్యోతి):



మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పూడూర్ కిష్టాపూర్ - డివిజన్ కెఎల్ఆర్ లో ఫుట్ పాత్ ఆక్రమణలు అడ్డగోలుగా విస్తరిస్తున్నాయి. ఫుట్పాత్ ఆక్రమణల వల్ల స్థానిక నివాసులు, పాదాచారులు, వాహనదారులు ప్రతినిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. ఫుట్ పాత్ ఆక్రమణలవల్ల నిత్యం శివాజీ స్టాచు వద్ద నాలుగు రోడ్లలో రోడ్లపైనే ఇష్టానుసారంగా ఫుట్ పాత్ ఆక్రమణల వల్ల వాహనదారులు రోడ్లపైనే పార్కింగ్ చేస్తుండటం వల్ల అక్కడ నడిచేందుకు, అటుగా వాహనంపై ప్రయాణించేందుకు ఇబ్బందులు పడుతున్నామని పలువురు స్థానికులు చెబుతున్నారు. తూతూ మంత్రంగా పలుచోట్ల ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించిన అధికారులు మేడ్చల్ సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్ల లో ఫుట్పాత్ ఆక్రమణలను తొలగించేందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆరోపణలు వెలివేస్తున్నాయి. ఫుట్ పాత్ పై వ్యాపారం చేసుకునే పలువురి వద్ద తాయ్ బజార్ కాంట్రాక్టు ఉన్న వ్యక్తి డబ్బులు తీసుకొని ఆ డబ్బులను అధికారులకు ఇవ్వాలని చెప్పడంతో పలువురు ఫుట్పాత్ వ్యాపారస్తులు సదరు తాయి బజార్ కాంట్రాక్టు ఉన్న వ్యక్తికి డబ్బులు ఇచ్చినందునే ఫుట్పాత్ ఆక్రమణాలను అధికారులు తొలగించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఫుట్పాత్ పై తాత్కాలికమైన వ్యాపారాలు చేసుకోవాల్సి ఉండగా, శాశ్వతంగా వ్యాపారాలు చేసుకునే వారి వద్ద నుండి డబ్బులు తాయ్ బజార్ కాంట్రాక్ట్ ఉన్న వ్యక్తి సుమారు నెలకు రూ. 4వేలు వసూలు చేస్తున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫుట్పాత్ పై తాత్కాలిక వ్యాపారాలు చేసుకోవాల్సి ఉండగా మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పూడూరు-కిష్టాపూర్ డివిజన్ కెఎల్ఆర్ లో శివాజీ స్టాచు చౌరస్తా వద్ద పూర్తిస్థాయిలో ఫుట్పాత్లను ఆక్రమించి పలువురు స్ట్రీట్ ఫుడ్ పేరిట ఫుట్పాత్లపై పూర్తిస్థాయి దందా చేపడుతున్నారు. ఇదిలా ఉండగా శివాజీ విగ్రహం చౌరస్తా వద్ద నిత్యం ఫుట్పాత్పై వ్యాపారం చేసుకునే వారి వద్దకు వచ్చే కస్టమర్లు వాహనాలను రోడ్లపై ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడంతో స్థానికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సంవత్సరాలుగా ఫుట్పాట్లను ఆక్రమించి శాశ్వతంగా స్ట్రక్చర్లు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, స్థానికంగా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## మొయినాబాద్‌లో బైక్ దొంగల అరెస్ట్

### 6 బైకులు స్వాధీనం -- ఇద్దరు నిందితులు అదుపులోకి

మొయినాబాద్,మే 03 ( ప్రజా జ్యోతి)




మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న వరుస బైక్ దొంగతనాల కేసులను పోలీసులు ఛేదించారు. మొయినాబాద్ క్రైమ్ టీమ్ చాకచక్యంగా వ్యవహరించి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి మొత్తం ఆరు బైకులను స్వాధీనం చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, 2026 ఏప్రిల్ నెలలో మొయినాబాద్ ప్రాంతంలో పలు బైక్ చోరీలు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, 02 మే 2026న నంబర్ ప్లేట్ లేని యమహా బైక్‌పై అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించారు. అరెస్టయిన వారు హరిజన రామకృష్ణ (20), గోవింద్ పల్లి గ్రామం, గండీడ్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా మరియు బద్దుల విజయ్ కుమార్ (22), కొరటిపల్లి గ్రామం, గండీడ్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లాకు చెందినవారిగా గుర్తించారు. విచారణలో వీరు మొయినాబాద్‌లో నాలుగు, చేవెళ్లలో ఒకటి, కూకట్‌పల్లిలో ఒకటి చొప్పున మొత్తం ఆరు బైకులు దొంగతనం చేసినట్లు అంగీకరించారు. నిందితులు దాచిపెట్టిన బైకులను పోలీసులు స్వాధీనం చేసుకొని, 03 మే 2026న రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు. కేసును ఛేదించిన సీఐ మల్లికార్జున్ రెడ్డి, క్రైమ్ ఇన్స్‌పెక్టర్ ఉపేందర్ ,డి సి ఐ సుభాష్ మరియు వారి బృందాన్ని చేవెళ్ల జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్, ఏసీపీ బి. కిషన్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు తమ ఇళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, వాహనాలకు తాళాలు, చైన్ లాక్‌లు తప్పనిసరిగా వేయాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు,

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

-డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




**పెద్దేముల్ మే 3 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో డీసీఎంస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధార సింగ్,స్థానిక నాయకులతో కలిసి తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం విక్రయించడంతో డబ్బులు సకలంలో రావడంతో పాటు భద్రత కూడ ఉంటుందన్నారు. నగదు చెల్లిస్తారని దళాలను ఆశ్రయిస్తే మొదటికే మోసం జరుగుతుందని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరగాలంటే ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. దీనికి సంబంధించిన విధివిధానాలను స్థానిక వ్యవసాయ అధికారుల ద్వారా తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య,వైస్ చైర్మన్ నారాయణ రెడ్డీ. రాష్ట కన్వీనర్ టిపిసిసి మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ యం.డి.రియాజ్,వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, డిసిఎంఎస్ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షల సందర్భంగా విద్యార్థులకు మార్గదర్శనం

– అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్





**వికారాబాద్ ప్రతినిధి, మే03( ప్రజా జ్యోతి):** జిల్లా వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్షలు సజావుగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా లోని నాలుగు పరీక్షా కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ సందర్శించారు. ముఖ్యంగా జడ్ పి ఎచ్ ఎస్ గర్ల్స్ తో పాటు జడ్ పి ఎచ్ ఎస్ బాయ్స్ పరీక్షా కేంద్రాలను పరిశీలించి, పరీక్షా నిర్వహణపై సమగ్రంగా ఆరా తీశారు. పరీక్షా కేంద్రాలలో ఉన్న సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, పరీక్షా నియమాలు సక్రమంగా అమలవుతున్నాయా అని అధికారులు, సిబ్బందిని ప్రశ్నించారు. అలాగే విద్యార్థులతో మాట్లాడి, ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచించారు. విద్యార్థులు సమయపాలన పాటిస్తూ, ప్రశ్నాపత్రాన్ని జాగ్రత్తగా చదివి సమాధానాలు రాయాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాలలో తాగునీరు, కూర్చునే సదుపాయాలు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి కూడా పరీక్షలను పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని సూచించారు. వికారాబాద్ జిల్లా లోని నాలుగు సెంటర్లలో 1179 విద్యార్థులు నీట్ పరీక్ష రాయనుండగా 1148 మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు,31 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరు కాగా 97.37 శాతం హాజరైనట్లు వివరించారు. మొత్తం మీద జిల్లాలో నీట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా జరిగినట్లు తెలిపారు.

## ఘనంగా వార్డు సభ్యులు రెడ్డి లక్ష్మి అంజిలప్ప ఘనంగా వివాహ వార్షికోత్సవ వేడుకలు

– ముఖ్య అతిథులు దౌలాపూర్ మాజీ సర్పంచ్ వడ్డే లక్ష్మి రాములు





**యాలాల (మే 03) ప్రజాజ్యోతి :** మండల పరిధిలో డౌలాపూర్ గ్రామంలో వార్డు సభ్యులు రెడ్డి లక్ష్మి అంజిలప్ప దంపతుల వివాహ వార్షికోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో దౌలాపూర్ మాజీ సర్పంచ్ వడ్డే లక్ష్మి యాలాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ వడ్డే రాములు వార్డు సభ్యులు డప్పు శైలజ బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు కరణం విక్రాంత్ కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు, ఆహ్వానితుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అతిథులు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.వేడుకలో కృష్ణ గౌడ్, డప్పు లాలప్ప,నర్సిములు, పాపయ్య,గోపికృష్ణ,బంధువులు, స్నేహితులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.

# ఫీజు రియింబర్స్‌మెంట్ పథకం బడుగు వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక

– బకాయిలపై గందరగోళం విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళనలు

– టిపిజెఎంఏ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కే. శ్రీనివాస్



**వికారాబాద్ ప్రతినిధి, మే 03(ప్రజా జ్యోతి):** ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కేవలం సంక్షేమ పథకం మాత్రమే కాదని బడుగు వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక అని, దీన్ని యథావిధిగా కొనసాగించాలని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారనివి ద్యావేత్త, టిపిజేఎం ఏ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే. శ్రీనివాస్ ప్రభుత్వానికి సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై గందరగోళం విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళనలు జరిగే అవకాశం ఉందనే హెచ్చరించారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కాలర్‌షిప్--ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ప్రస్తుతం అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ పథకం ద్వారా లక్షలాది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉపాధి అవకాశాలు పొందిన విషయం తెలిసిందే. అయితే, గత ప్రభుత్వాలు చెల్లింపులను సకాలంలో చేయకపోవడంతో భారీగా బకాయిలు పేరుకుపోయాయి. ప్రస్తుతం సుమారు రూ.8 వేల కోట్ల వరకు బకాయిలు ఉన్నట్లు సమాచారం. ఈ బకాయిల చెల్లింపులో జాప్యం కారణంగా ప్రభుత్వం మీద ఆర్థిక భారం పెరిగిందని, అదే సమయంలో విద్యార్థులు, విద్యాసంస్థలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త నిబంధనలు సమస్యలను పరిష్కరించేలా కాకుండా మరింత గందరగోళానికి దారి తీస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఫీజులను నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ చేసి, ఆ తరువాత విద్యాసంస్థలకు చెల్లించాలనే విధానం సరైనది కాదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం చెల్లింపులు ఆలస్యం చేస్తే విద్యార్థులు, కాలేజీల మధ్య ఘర్షణలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు. విద్యార్థులు కోర్సు పూర్తి చేసే నాటికి ఫీజులు పూర్తిగా చెల్లించకపోతే, వారి సర్టిఫికెట్లను నిలిపివేయడం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అందుకే విద్యాసంస్థలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, విద్యార్థుల సర్టిఫికెట్లను ఆపకూడదని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం బకాయిల చెల్లింపుపై స్పష్టమైన హామీ ఇవ్వాలని, నిర్దిష్ట కాలపరిమితిలో చెల్లింపులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పథకాన్ని రద్దు చేసే ఆలోచన ఉంటే వెంటనే ఉపసంహరించుకోవాలని, లేదంటే ఇది మెజార్టీ వర్గాల భవిష్యత్తుపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కేవలం సంక్షేమ పథకం మాత్రమే కాకుండా బడుగు వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక అని, దీన్ని యథావిధిగా కొనసాగించాలని మెజారిటీ ప్రజలు అభిప్రాయపడుతున్నారని స్పష్టం చేశారు.

# తిమ్మాయిపల్లి విఠలేశ్వర స్వామి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి







**యాలాల (మే 03) ప్రజా జ్యోతి:** మండలం పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న విఠలేశ్వర స్వామి వారి జాతర ఉత్సవాల్లో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.జాతర ఉత్సవాల్లో భక్తులతో కలిసి పాల్గొని కార్యక్రమాలను వీక్షించారు.అనంతరం గ్రామంలో రూ.9 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి. డిసిసి జిల్లా అధ్యక్షులు ధ్ధారాసింగ్.యాలాల సహకార సంఘం మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి. మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి మాజీ ఎంపిటిసి రాజు మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమయ్య, ముకుందాపూర్ సాయిలు, మాజీ పిఆర్టియు అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,బాబా ప్రజా ప్రతినిధులు, గ్రామ వార్డు మెంబర్లుపార్టీనాయకులు,గ్రామస్థులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్(పి,ఈ) ఆధ్వర్యంలో.. ఘనంగా ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం

----జర్నలిస్టులకు ఘన సన్మానం





**ఉప్పల్ మే 3 ప్రజాజ్యోతి :**ఉప్పల్ ప్రెస్ క్లబ్( ప్రింట్అండ్ ఎలక్ట్రానిక్ ) ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం ఘనంగా జరిగింది. చిలుకానగర్‌లోని నోవా బ్లాంకెట్ హాల్‌లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్డెపల్లి కిషోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, ఉప్పల్ నియోజకవర్గ బీసీ జేఏసీ నాయకులు నేర్ధం భాస్కర్‌గౌడ్, చిల్కానగర్ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు జల్లి మోహన్ లు విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా జర్నలిస్టులను ఘనంగా సన్మానించి మెమొంటో డైరీ లను అందజేసి ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీఆర్ఎస్ నాయకులు నేర్ధం భాస్కర్‌గౌడ్, జల్లి మోహన్ లు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నిజాలను వెలికితీసి ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని, వారి సేవలు సమాజానికి ఎంతో విలువైనవని అభినందించారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా మీడియా స్వేచ్ఛను కాపాడాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.ఈ సందర్భంగా పలు రంగాల్లో విశేష కృషి చేసిన జర్నలిస్టులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. మెమంటోలను, డైరీలను అందచేశారు. కొంతమంది సీనియర్ పాత్రికేయులు తమ అనుభవాలను పంచుకుంటూ, యువ జర్నలిస్టులు నిజాయితీతో, బాధ్యతతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆనంద నర్సింహారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ లు పయ్యావుల సంతోష్, కీర్తి సంతోష్, జిఎస్ నాగరాజు, ఉపాధ్యక్షులు బోడ ప్రవీణ్ లతోపాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపిల్ల వివాహానికి కానుకగా రూ.10వేలు అందజేత



**తలకొండపల్లి మే03 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన కాలూరి రాములు యొక్క కూతురు లావణ్య వివాహానికి గ్రామ కాంటెస్టడ్ సర్పంచ్ కాగుల కుమార్ యాదవ్ నిరుప ఆదివారం రూ.10వేల రూపాయలు మరియు 100కేజీ బియ్యాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సహాయం పొందిన నిరుపేద కుటుంబ సభ్యులు కుమార్ యాదవ్ నిరుపకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,యువకులు తదితరులున్నారు.

## భూ కబ్జాదారులకు మేలు చేసేలా హైడ్రా చర్యలు.

– ప్రజయ్ గుల్మోహర్ ప్రహారీ కూల్చివేతపై మంచిరెడ్డి మండిపాటు.

–కార్ఖానా కుంటను కాపాడవలసిన బాధ్యత హైడ్రాకు లేదా?.



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 0 3 (ప్రజాజ్యోతి):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఇటీవల హైడ్రా కూల్చివేసిన ప్రజయ్ గుల్మోహర్ కాలనీ కాంపౌండ్,కార్ఖానా కుంట పరిసర ప్రాంతాలను పరిశీలించి కాలనీ వాసులు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7 ఎకరాల 20 గుంటల కార్ఖానా కుంట 2.00 ఎకరాలు మాత్రమే మిగిలిందని,ఆ కుంటను కాపాడాల్సిన హైడ్రా,ఇరిగేషన్ శాఖ అధికారులు కేవలం ప్రజయ్ గుల్మోహర్ కాలనీ కాంపౌండ్ వాల్ మీద దృష్టి సారించడం వెనకాల ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధికి మేలు చేయటం కోసమే 241 ఇండ్లు కలిగిన కాలనీకీ సెక్యూరిటీ లేకుండా చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.గత 15 సంవత్సరాలు భద్రంగా ఉన్న కాలనీని కాలనీ ప్రజలను సెక్యూరిటీ లేకుండా భయభ్రాంతులకు గురిచేయటం సరికాదని అధికారులు ఇకనైనా తమ తీరు మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు.కార్ఖానా కుంట ను కాపాడుతానని ప్రజయ్ గుల్మోహర్ కాలనీ సమస్యల పైన పోరాడతానని ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి కాలనీవాసులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్ష కార్యదర్శులు కృపాసాగర్,

శివరామకృష్ణ, కాలనీ కార్యవర్గం తోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈదమ్మల బలరామ్, కళ్లెం ప్రభాకర్ రెడ్డి, పాశం దామోదర్, అనంతుల వెంకటేశ్వర్ రెడ్డి, రావుల గోపాల్ గౌడ్, దేశారం బాలకృష్ణ, పిల్లి నగేష్, మాద్దుల వెంకటేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, జోర్క రాము, ఎండి ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ అంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ఠా మహోత్సవం





**తలకొండపల్లి మే03 (ప్రజాజ్యోతి):**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో ఆదివారం శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహా పునఃప్రతిష్ఠా, ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమం తిలకించడానికి గ్రామస్థులే కాకుండా తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,ఐక్యత ట్రస్ట్ చైర్మన్ టాస్క్ సీ.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌లు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద ప్రజలు భక్తి శ్రద్ధలతో హోమాలు,యాగాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత మూడు రోజులుగా ప్రతిష్ట ఉత్సవాలకు సంబంధించి నిర్వహించిన హోమాలు,ఇతర పూజలు నిర్వహించడంతో పాటు,విగ్రహా ప్రతిష్ట ఉత్సవం వేదపండితులు గుడా నరసింహా శర్మ,గుడా శ్రీనివాస శర్మలతో మరికొంత మంది వేద పండితులు మంత్రోచ్ఛారణలతో శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు. యాగశాలకు సంబంధించి ప్రధాన కలశాలకు పూజలు,గణపతి పూజ,పుణ్యాహవచనం,నిర్వహించడంతో పాటు గ్రామస్థులు పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నీరాజనం,మహా మంత్ర పుష్పం,వేద పండితులచే ఆశీర్వచనం,పండిత సత్కారం జరిగాయి. అనంతరం ఆలయం





వద్ద శివపార్వతుల కళ్యాణం కన్నులపండువగా నిర్వహించారు. ఈ వేడుకలకు వేలాదిమంది భక్తజనం హాజరై తిలకించి పులకించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహా పునఃప్రతిష్ఠా కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఆలయ భక్త కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కన్నులపండువగా సాగిన ఈ మహోత్సవంతో చౌదర్ పల్లి గ్రామా మంతా పండుగ వాతావరణం నెలకొన్నది. అనంతరం ఆలయ భక్త బృందం అతిథులను శాలువాతో సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెరిగే భారతమ్మ గోపాల్,ఉప సర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహా,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,లింగారావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి,సిఐ జానకిరాం రెడ్డి,నాయకులు కసిరెడ్డి వెంకట్ రెడ్డి,హరిందర్ రెడ్డి,తడిసిన నరేష్ రెడ్డి,చంద్రయ్య,రామస్వామి,రాం రెడ్డి,తూర్పు శ్రీను,కొండల్ రెడ్డి,గణేష్,శ్రీనివాస్ రెడ్డి,బండారు శ్రీను ఆలయ భక్తి బృందం,భక్తులు,మహిళలు తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ యూనివర్సిటీల లబ్ధి కోసమే కోసమే జీవో7

- బడుగులకు ఉన్నతవిద్య దూరంచేసే కుట్ర
- బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆశ్వంత్ కుమార్ ధ్వజం
- విద్యాభరోసా కార్డు అమలు చేయాలని డిమాండ్

**కూకట్ పల్లి, మే 03 (ప్రజా జ్యోతి) :** ప్రైవేట్ యూనివర్సిటీల లబ్ధి కోసమే రేవంత్రెడ్డి సర్కార్ జీవో 7ను తీసుకొచ్చిందని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆశ్వంత్ కుమార్ ఒక ప్రకటనలో ఆరోపించారు. యూనివ ర్సిటీల గుర్తింపుతో (అఫిలియేషన్తో) నడిచే కాలే జీలు మూతపడటమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ వర్గాలతోపాటు దివ్యాంగులకు ఉన్నత విద్యను దూరం చేయాలని రేవంత్ సర్కార్ కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. సర్కార్ వైఖరితో ఉన్నత విద్యకు బడుగు వర్గాలు దూరమవుతా యని, ఉన్నత వర్గాలే ఉన్నత విద్యను అభ్యసిస్తా యని ధ్వజమెత్తారు. జీవో 7 ద్వారా డీబీటీ పద్ధతిలో ఏ నెలలో ఎంత శాతం ఫీజులు చెల్లిస్తారో స్పష్టత లేక విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రని పేర్కొన్నారు. ఈ డీబీటీ విధానంలో విద్యార్థుల నుంచి ఫీజు వసూలు చేయవ ద్దని ప్రభుత్వ ఆదేశాలను కాలేజీ యాజ



మాన్యాలు పాటించే పరిస్థితి ఉండదని తెలిపారు. కేవలం ఫీజులు చెల్లించిన విద్యార్థులకే అడ్మిషన్లు ఖరారు చేసే పరిస్థితి ఉంటుందని తెలిపారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసానికి దూరమవుతారని ఆందోళన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిన 5 లక్షల విద్యాభరోసా కార్డు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రేమ ప్రయాణం దిల్ ఝా కవిత్వం



దిల్ ఝా ఝూన్సీ కవితా సంకలనం ఆవిష్కరిస్తున్న మహ్మద్ రఫీు

**ఖైరతాబాద్,మే3(ప్రజాజ్యోతి) :** అద్భుతమైన అనుభూతులను మధురమైన భావాలను మిళితం చేసిన ప్రేమ ప్రయాణం "దిల్ ఝా" ఝూన్సీ కవిత్వం అని సీనియర్ పాత్రికేయులు, కళ పత్రిక సంపాదకులు డాక్టర్ మహ్మద్ రఫీ అభివర్ణించారు. అమెరికా ప్రవాస భారతీయ కవయిత్రి దిల్ ఝా ఝూన్సీ ప్రచురించిన హిందీ ఉర్దూ కవితా సంకలనం "వో ప్యార్ జో తేరా రహా" ఆవిష్కరణ మహోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ మహ్మద్ రఫీ ఈ కవితా సంకలనం ఆవిష్కరించారు. దిల్ ఝా కవిత్వం చదువుతుంటే ప్రేమ ప్రయాణంలా సాగిందని, మనసుకు హత్తుకునేలా వున్నదని అభినందించారు. కవయిత్రి సృజనాత్మకతకు, ప్రేమ పూరిత మనసుకు నిలువుటద్దంలా వున్నదని ఆయన అన్నారు. కొన్ని ప్రేమలు కేవలం అనుభూతి చెందడానికి మాత్రమే కాదని, జీవన ప్రయాణంలో తమను తాము వెతుక్కునే ప్రేమలు అని వివరించారు. కవయిత్రి ఝూన్సీ మాట్లాడుతూ దిల్ ఝా తన కలం పేరు అని, ఈ తొలి కవితా సంకలనం తన హృదయ లోతుల్లో వున్న ఆలోచనలు, భావాలు, నిశ్శబ్ద క్షణాల సమాహారం అని చెప్పుకున్నారు. జీవన ప్రయాణంలో ఎదురైన అనుభవాలు, ప్రశ్నలు, బాధలు, ఆనందాలు తన ఎదుగుదలకు ప్రతిబింబం అని, అనేక సార్లు మనసుకు ఆత్మీయతనిచ్చిన మాటలే ఈ కవిత్వానికి మూలం అని వివరించారు. చదివిన ప్రతి ఒక్కరూ అనుభూతి చెందేలా అర్థం చేసుకునేలా హృదయానికి దగ్గరయ్యేలా రాసిన భావాలు అని ఝూన్సీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్ డ్రైవర్ నిర్లక్ష్యంతో దెబ్బతిన్న మూడు వాహనాలు

- వ్యక్తి గాయాలపాలై తీవ్ర రక్తస్రావం

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 03(ప్రజాజ్యోతి)** ఆర్టీసీ బస్ డ్రైవర్ వేగంగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంతో మూడు వాహనాలు దెబ్బతినడమే కాకుండా ఒక ప్రయాణికుడు తీవ్ర గాయాలపాలై రక్తస్రావం జరిగిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్, స్థానికులు తెలిపిన సమాచారం మేరకు ఆదివారం ఉదయం సుమారు10:40 నిమిషాల సమయంలో ఒక వ్యక్తి తన కారులో వనస్థలిపురం నుండి హయత్ నగర్ తహసీల్దార్ కార్యాలయం వైపు తన కారులో వస్తుండగా హయత్ నగర్ బస్ స్టాప్ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ క్రమంలో కారు వెనుక వైపు నుండి





వస్తున్న పల్లె వెలుగు బస్సు ( టీఎస్ 05 యు సి 0857) కారును బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదానికి ప్రధాన కారణం పల్లె వెలుగు బస్సు వెనుక వస్తున్న మరో ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు( టీజీ 10 టీ 5661) వేగంగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ పల్లె వెలుగు బస్సును ఢీకొట్టడం జరిగింది. దీంతో వరుసగా ఉన్న వాహనాలు ఒకదానికి ఒకటి ఢీకొట్టడం జరిగింది. అంతటితో ఆగకుండా ఫిర్యాదుదారుని కారు ముందున్న మరో కారు( టీఎస్ 30 జి5482) ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఫిర్యాదుదారున్ని కారుకు వెనుక భాగం మరియు బ్యానెట్ తీవ్రంగా దెబ్బతిన్నాయి. పల్లె వెలుగు బస్సులో ప్రయాణిస్తున్న ఒక ప్రయాణికుడికి గాయాలపాలై రక్తస్రావం జరిగినట్టు, మరికొందరు ప్రయాణికులకు కూడా స్వల్ప గాయాలు అయినట్లుగా తెలుస్తోంది. ఈ ప్రమాదంపై వనస్థలిపురం జడ్జెస్ కాలనీకి చెందిన దంతాల సీతారాం సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఇన్స్పెక్టర్ పి. నాగరాజ్ గౌడ్ తెలిపారు.

## ప్రభుత్వ వాహనం 108 పైన దాడి చేసిన వారిపై కేసు నమోదు ఎస్సై రమేష్ కుమార్






**కుల్కచర్ల మండలం (ప్రజా జ్యోతి )మే 3** కుల్కచర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ వాహనం పైన దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు కుల్కచర్ల మండల ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల్కచర్ల మండల కేంద్రంలో ఎస్టి కులానికి చెందిన రెండు కుటుంబాలు గొడవ పడి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళగా అక్కడ కూడా గొడవ పడ్డారని చెప్పారు ఈ గొడవలో ప్రభుత్వ వాహనం అయినా 108 పైన దాడి చేసి అద్దాలను ధ్వంసం చేశారని దాడి చేసిన వారి పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతామని ఎస్సై రమేష్ కుమార్ తెలిపారుద

## హాస్మత్‌పేట్‌లో శ్రీ నల్లపోచమ్మ దేవాలయం కమాన్ ప్రారంభోత్సవం ఘనంగా





**బోయిన్ పల్లి,మే 03.(ప్రజా జ్యోతి):** హాస్మత్‌పేట్ 262వ డివిజన్ ఎస్సీ బస్తీ మెయిన్ రోడ్‌లో శ్రీ నల్లపోచమ్మ దేవాలయం కమాన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేవాలయం కమిటీ సభ్యులు మడుగుల సూరి, కిల్లారి మధు మరియు ఇతర కమిటీ సభ్యులు, బస్తీ ప్రజలతో కలిసి కమాన్‌ను ప్రారంభించారు. అనంతరం శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం దేవాలయ సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, గడ్డం నర్సింగ్ రావు, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు. అలాగే మడుగుల సూరి, కిల్లారి మధు, రాకేష్, సాజిత్, శ్రీధర్, గణేష్, పద్మ, గీత, కరణ్ సింగ్, కుల్దీప్ సింగ్, పిట్ల రాజు, బాలరాజ్, మక్కల మహేష్, రాజు గౌడ్, వెంకటేష్, అశోక్ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అత్యవసర పరిస్థితుల్లో అండగా నీలాద్రి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్.

నీలాద్రి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ పి.జితేందర్ రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 03(ప్రజాజ్యోతి)** :ఆరోగ్యపరమైన ఎమర్జెన్సీ సమస్యలు ఎప్పుడైనా రావచ్చునని,పగలు రాత్రి అంటూ సమయం ఉండదని,విజయవాడ జాతీయ రహదారి ప్రక్కన హయత్ నగర్ లో ఎమర్జెన్సీ రోగుల కోసం 24/7 గంటలు, అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో ఆధునిక వైద్య పరికరాలతో ఎమర్జెన్సీ సేవలను అందించేందుకు నీలాద్రి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులో ఉంటుందని నీలాద్రి సూపర్ స్పెషాలిటీ చైర్మన్ పి.జితేందర్ రెడ్డి తెలిపారు. ఎమర్జెన్సీ వైద్యం కోసం హాస్పిటల్ కు వచ్చే రోగులకు తక్షణ వైద్యం అందించేందుకు వైద్య సిబ్బంది వేగంగా స్పందిస్తారన్నారు. అత్యవసర సేవల కోసం తమ ఫోన్ నెంబర్ 9666033108 లో సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




## పార్కుల అభివృద్ధికి కృషి... మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



**కూకట్ పల్లి, మే 03 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం, కే పీ హెచ్ బీ కాలనీలో ఉన్నటువంటి ఖాళీ స్థలాలను ఆహ్లాదకరమైన పార్కులుగా అభివృద్ధి చేయడం జరిగిందని మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. కే పీ హెచ్ బీ కాలనీ ధర్మ రెడ్డి కాలనీ పేజ్ 1 లోని పార్కులను అభివృద్ధి చేసినందుకు మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ని ఆదివారం భారతీయ యోగ సంస్థాన్ సభ్యులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావు, అధికారుల సహకారంతో కాలనీలోని పార్కులన్నిటిని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. చిన్నారులు, మహిళలు, యువతకు ఉపయోగపడేలా పార్కులను అభివృద్ధి చేశామన్నారు. కాలనీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తున్న అసోసియేషన్ నేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు గోపాల్, దీపక్, రామకృష్ణయ్య, సుబ్బరాయుడు, రాజు, సత్యవతి, సుధా, మహేశ్వరి, వనజ తదితరులు ఉన్నారు.

## వివాహిత కుటుంబానికి కౌన్సిలర్ ఆర్థిక సాయం



**మేడ్చల్, మే 3 (ప్రజాజ్యోతి):** మంచి, చెడులోనూ స్థానిక వార్డు ప్రజలకు నిత్య అందుబాటులో ఉంటూనే, తన వంతు సహాయ సహకారాలు ప్రజలకు అందిస్తానని ఎల్లంపేట్ మునిసిపాలిటీ నాలుగవ వార్డు కౌన్సిలర్ మాలోత్ శాంతి రాజు నాయక్ అన్నారు. ఆదివారం వార్డు పరిధి రాజ బొల్లారం తండాకు చెందిన దరావత్ లలిత గేమ్య నాయక్ కూతురి వివాహ మహోత్సవ సందర్భంగా వారికి రూ. 10వేల ఆర్థిక సహాయాన్ని కౌన్సిలర్ మాలోత్ శాంతి రాజు నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. స్థానికంగా వార్డు పరిధిలో ఇబ్బందులే కాకుండా, వార్డు ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి తన వంతు సహాయ సహకారాలు అందించడంలో ప్రతినిత్యం ముందు ఉంటామని అన్నారు. కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## హత్య యత్నానికి పాల్పడిన ఇద్దరు పాత నేరస్తులు అరెస్టు

- రిమాండ్ తరలించిన జగద్గిరిగుట్ట పోలీసులు
- శాంతిభద్రతలకు విగాథం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవు... జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం





**కూకట్ పల్లి, మే 03 (ప్రజా జ్యోతి):** ఓ వ్యక్తిపై కత్తులతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడి పరారీ అయిన ఇద్దరు పాత నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన శనివారం రాత్రి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం ఎల్లమ్మ బండ చౌరస్తాలోని గుడ్ విల్ హోటల్ సమీపంలో ఇద్దరు పాత నేరస్తులు సమీర్, సుల్తాన్ అనే వ్యక్తులు కరీం అనే వ్యక్తిపై కత్తులతో దాడి చేసి పరారయ్యారు. సమాచారం అందుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు వెంటనే స్పందించి సంఘటన జరిగిన కొన్నిగంటల లోపు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. జగద్గిరిగుట్ట పోలీసుల పనితీరుపై స్థానికులు వర్షం వ్యక్తం చేశారు. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిదిలోని రౌడీ మూకలకు, ఆకతాయిలకు ఇదే హెచ్చరిక ఎవరైనా ప్రజలను భయాందోళనకు గురిచేస్తు, శాంతి బద్రతలకు విగాథం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ వెంకటేశం తెలిపారు.

## పీఎం ఆవాస్‌తో పేదల ఇంటికి చేయూత

- కౌన్సిలర్ మీనాక్షి సత్యనారాయణ చేతుల మీదుగా నూతన గృహ ప్రారంభం



**చేవెళ్ల మే 03(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోంది. లక్ష్మి--మల్లేష్ దంపతుల నూతన గృహాన్ని కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పేదల ఇంటి నిర్మాణానికి పీఎం ఆవాస్ యోజన ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు చేయూతనందిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రతి కుటుంబం గౌరవంగా జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ మాణిక్యరెడ్డి, సామ విట్టల్ రెడ్డి, చీర శ్రీనివాస్, పతి సత్యనారాయణ, బూత్ ప్రెసిడెంట్ రామకృష్ణ, రవీందర్, కె. మాణిక్యం, చీర రమేష్, ఎ. రాజు, సి. మహేందర్, కృష్ణారెడ్డి, కె. వేణురెడ్డి, కె. రమేష్‌తో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నేటి నుండి తలకొండపల్లిలో రైతు వారోత్సవాలు



**తలకొండపల్లి మే03 (ప్రజాజ్యోతి);** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నేటి నుండి ఈ నెల 9వరకు తలకొండపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆదివారం తలకొండపల్లి వ్యవసాయ శాఖ అధికారిని రేణుకా చక్రవర్తిని ఒక ప్రకటనలో తెలిపారు.నేటి నుండి ప్రతిరోజు ఒక ప్రత్యేక శాఖను కేటాయించి మండలంలోని రైతులందరికి కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.మొదటిరోజు నేల ఆరోగ్య పరిరక్షణ,సమతుల ఎరువుల వినియోగం పంటల ఉత్పత్తి పెంపుపై అవగాహన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రెండవ రోజు ఉద్యాన పంటలు,ఆయిల్ ఫామ్ పండ్ల తోటల అభివృద్ధి,మూడవరోజు బ్యాంకింగ్ సేవలు,రుణాలు,సబ్సిడీలు ప్రభుత్వ పథకాలు అలాగే నాలుగో రోజు వ్యవసాయ యంత్రాలు,సోలార్ పరికరాలు,డ్రోన్ వినియోగం మరియు 5వ రోజు పశు సంవర్ధక,మత్స్యరంగం,నీటిపారుదలతో పాటు చివరి రోజు నీటి వనరుల వినియోగం,కాలువల నిర్వహణ సమగ్ర వ్యవసాయంపై నిపుణులు,అధికారులచే రైతులకు అవగాహన సదస్సులు సందేహాలకు సమాధానాలు అందిస్తామని వారు తెలిపారు.మండలంలోని ప్రతి రైతు బంధువు తప్పనిసరి ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా వారు తెలిపారు.

# ఘనంగా శ్రీ అంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ఠా మహోత్సవం







**తలకొండపల్లి మే03 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో ఆదివారం శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ఠా, ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమం తిలకించడానికి గ్రామస్థులే కాకుండా తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,ఐక్యత ట్రస్ట్ చైర్మన్ టాస్క్ సీ.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌లు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయం వద్ద ప్రజలు భక్తి శ్రద్ధలతో హోమాలు,యాగాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గత మూడు రోజులుగా ప్రతిష్ట ఉత్సవాలకు సంబంధించి నిర్వహించిన హోమాలు,ఇతర పూజలు నిర్వహించడంతో పాటు,విగ్రహ ప్రతిష్ట ఉత్సవం వేదపండితులు గుడా నరసింహా శర్మ,గుడా శ్రీనివాస శర్మలతో మరికొంత మంది వేద పండితులు మంత్రోచ్చారణలతో శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.యాగశాలకు సంబంధించి ప్రధాన కలశాలకు పూజలు,గణపతి పూజ,పుణ్యాహవచనం,నిర్వహించడంతో పాటు గ్రామస్థులు పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం నీరాజనం,మహా మంత్ర పుష్పం,వేద పండితులచే ఆశీర్వచనం,పండిత సత్కారం జరిగాయి.అనంతరం ఆలయం వద్ద సీతారాముల కళ్యాణం కన్నులపండువగా నిర్వహించారు.ఈ వేడుకలకు వేలాదిమంది భక్తజనం హాజరై తిలకించి పులకించారు.శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠా కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఆలయ భక్త కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కన్నులపండువగా సాగిన ఈ మహోత్సవంతో చౌదర్ పల్లి గ్రామా మంతా పండుగ వాతావరణం నెలకొన్నది.అనంతరం ఆలయ భక్త బృందం అతిథులను శాలువాతో సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసినారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెరిగే భారతమ్మ గోపాల్,ఉప సర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,లింగారావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి,సిఐ జానకిరాం రెడ్డి,నాయకులు కసిరెడ్డి వెంకట్ రెడ్డి,హరిందర్ రెడ్డి,తడిసిన నరేష్ రెడ్డి,చంద్రయ్య,రామస్వామి,రాం రెడ్డి,తూర్పు శ్రీను,కొండల్ రెడ్డి,గణేష్,శ్రీనివాస్ రెడ్డి,బండారు శ్రీను ఆలయ భక్తి బృందం,భక్తులు,మహిళలు తదితరులు ఉన్నారు.

# ఎన్నికల ఫలితాలపై దేశమంతా సర్వత్రా ఉత్కంఠ



ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై దేశవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే సర్వే సంస్థలు ఫలితాలు వెల్లడించాయి. ఈ క్రమంలో గెలిచే పార్టీలు.. వాటి సీట్ల సంఖ్యపై పందాలు జోరందుకున్నాయి. అందరి చూపు పశ్చిమబెంగాల్, తమిళనాడు ఫలితాలపైనే. దీంతో ఆ రెండు రాష్ట్రాల్లో రిజల్ట్స్‌పై బెట్టింగ్ జోరుగా సాగుతోంది. పందాలపై పోలీసుల నిఘా పెరగడంతో బెట్టింగ్ రాయుళ్లు రూట్ మార్చారు. ఐపీఎల్ తరహాలో ప్రత్యేక యాప్‌లో బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది. ఫోన్ కాల్ అవసరం లేకుండా ఆర్థిక లావాదేవీల వివరాలన్నీ యాప్ ద్వారానే జరిగేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారనే టాక్ వినిపిస్తోంది. పోటీ ఏదైనా.. ఎక్కడైనా.. బెట్టింగ్ ఖాయం అన్నట్టుగా మారిపోయింది పరిస్థితి. ఫలానా రాష్ట్రంలో.. ఫలానా పార్టీ అధికారంలోకి రాబోతుందని.. సదరు నియోజకవర్గంలో పలానా అభ్యర్థి గెలవబోతున్నారంటూ భారీగా పందాలు కాస్తున్నారు. వందకు వెయ్యి.. వెయ్యికి లక్ష అంటూ బెట్టింగ్ బంగార్రాజులు పందాలు కాస్తున్నారు. పెద్ద లీడర్లు తలపడుతున్న నియోజకవర్గాల్లో ఎవరికి ఎంత మెజార్టీ వస్తుందన్న దానిపై పందాలు కాస్తున్నారు. ఎక్కడ ఎవరు గెలవబోతున్నారు.. అధికారంలోకి ఎవరు రాబోతున్నారు.. ప్రతీ గల్లీలో ఏ నలుగురు కలిసినా ఇదే చర్చ నడుస్తోంది.

అస్సాం, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి రాష్ట్రాల 2026 శాసనసభ ఎన్నికల ఫలితాలను ఎన్నికల సంఘం మే 4న ప్రకటించనుంది. మొదట పోస్టల్ బ్యాలెట్లను, ఆ తర్వాత ఈవీఎంలలో నమోదైన ఓట్లను లెక్కించే ప్రామాణిక ప్రక్రియను అనుసరించి, సోమవారం సాయంత్రానికల్లా ఫలితం వెలువడే అవకాశం ఉంది.

**ఫలితాల తేదీ, సమయం:**

**తేదీ: మే 4, సోమవారం**

లెక్కింపు: ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది.

తొలి ట్రెండ్స్: తొలి రెండు, మూడు గంటల్లోనే ట్రెండ్స్‌పై ఓ క్లారిటీ వస్తుంది

తుది ఫలితాలు: లెక్కింపు రౌండ్ల వేగాన్ని బట్టి, బహుశా మధ్యాహ్నం లేదా సాయంత్రానికి వెలువడే అవకాశం ఉంది.

ఓట్లను ఎలా లెక్కిస్తారు?

భారత ఎన్నికలలో ఓట్ల లెక్కింపు, ఎన్నికల సంఘం పర్యవేక్షణలో ఒక క్రమబద్ధమైన, దశలవారీ ప్రక్రియను అనుసరిస్తుంది. ఇది ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లతో ప్రారంభమవుతుంది. ఈ బ్యాలెట్లను సర్వీస్ ఓటర్లు, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది, దివ్యాంగులు వంటి నిర్దిష్ట వర్గాల వారు వేస్తారు. చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ బ్యాలెట్లను మొదట లెక్కిస్తారు, ఆ తర్వాత ముందుకు వెళ్లే ముందు వాటి మొత్తం ఓట్లను నమోదు చేస్తారు. దీని తర్వాత, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌లలో నమోదైన ఓట్లను లెక్కిస్తారు, ఈ ప్రక్రియ సాధారణంగా సుమారు 30 నిమిషాల తర్వాత ప్రారంభమవుతుంది. కాగితపు బ్యాలెట్‌ల వలె కాకుండా, అధికారులు, పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఫలితాల బటన్‌ను నొక్కినప్పుడు, ఈవీఎంలు ప్రతి అభ్యర్థికి నమోదైన మొత్తం ఓట్లను ప్రదర్శిస్తాయి. పోస్టల్ బ్యాలెట్లు, ఈవీఎం లెక్కింపులతో సహా అన్ని దశలు పూర్తయి, ధృవీకరించబడిన తర్వాత ఫలితాలు ప్రకటిస్తారు.

**ఎలక్షన్ టాప్ నైన్ న్యూస్ దిగువన చూద్దాం..**

1) ఓట్ల లెక్కింపులో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను సూపర్‌వైజర్లుగా నియమించడాన్ని సవాల్ చేస్తూ తృణమూల్ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఆదేశాలు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. కౌంటింగ్ సిబ్బందిని ఎంచుకునే స్వేచ్ఛ ఎన్నికల సంఘానికి ఉందని స్పష్టం చేసింది. శనివారం సెలవు అయినప్పటికీ ఈ పిటిషన్ విచారించేందుకు సుప్రీంకోర్టు ప్రత్యేకంగా సమావేశమైంది.

2) స్ట్రాంగ్ రూములల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తుండటంతో కౌంటింగ్ సందర్భంగా ఎన్నికల సంఘం మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. బెంగాల్‌లో లెక్కింపు సందర్భంగా 165 మంది అదనపు కౌంటింగ్ పరిశీలలకులు, 77 మంది పోలీసు పరిశీలకులను నియమించింది.

3) గడిచిన రెండు నెలలుగా జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సోమవారం ఉదయం ఓట్ల లెక్కింపు జరగనుంది.

4) రెండొందలకు పైగా సీట్లలో విజయం సాధించబోతున్నామని ఎవీజ అధ్యక్షురాలు, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పార్టీ శ్రేణులకు తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్లతో ఆమెతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఎగ్జిట్ పోల్స్ అనేవి స్టాక్‌మార్కెట్‌ను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని మమత తెలిపారు. 2021, 2024లోనూ ఇలాగే చేశారని మమత వివరించారు.

5) బెంగాల్‌లోని డైమండ్ హార్బార్, మగ్రాహాత్ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 15 పోలింగ్ స్టేషన్లలో రీపోలింగ్ నిర్వహించారు. మండుతున్న ఎండలను లెక్కచేయకుండా ఓటర్లు ఓటు వేశారు. మొత్తం 15 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్‌ను ఎన్నికల అధికారులు వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు.

6) బెంగాల్‌లో రీపోలింగ్ సందర్భంగా స్థానికులు భారీ ఆందోళన చేపట్టారు. ఎవీజ నేతలు బెదిరిస్తున్నారని స్థానికుల నిరసనకు దిగారు. ఇళ్లకు వచ్చి వాళ్లు తమను బెదిరిస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీకి ఓటెయ్యలేదన్న కోపంతో తమను బెదిరిస్తున్నారని తెలిపారు. రీపోలింగ్‌లో తమను ఓటెయ్యకుండా టీఎంసీ నేతలు అడ్డుకున్నారని ఆరోపించారు

7) పని ద్వారా బీజేపీ మళ్లీ గెలవలేదు కాబట్టే చోరీ ద్వారా తనను కాపాడుకుంటోందని అస్సాం పీసీసీ అధ్యక్షుడు గౌరవ్ గొగయ్ ఆరోపించారు. స్ట్రాంగ్ రూమ్స్ నిర్వహణలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని తెలిపారు. ఎన్నికల సంఘం ఏం చేస్తోందని ప్రశ్నించారు. స్ట్రాంగ్ రూమ్స్ లోపల బీజేపీ కార్యకర్తలు ఉంటున్నారని గొగయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

8) తమ ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు తాను గౌహతి వచ్చానని కర్నాటక డిప్యూటీ సీఎం ఎఖ శివకుమార్ తెలిపారు. అస్సాంలో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన అభ్యర్థులతో ఆయన భేటీ అయ్యారు. ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్ కూడా గౌహతి వచ్చారు. ఎగ్జిట్ పోల్స్‌ను తాను నమ్మనని శివకుమార్ అన్నారు.

9) తమిళనాడులో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్లలో భద్రతను బలోపేతం చేయాలని ఎఖ పార్టీ డిమాండ్ చేసింది. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి అధవ అర్జున, చెన్నైలోన తమిళనాడు ఎన్నికల ప్రధానాధికారి అర్చనా పట్నాయక్‌ను కలిశారు. శ్రీరంగంలోని తమ పార్టీ కార్యాలయంపై దాడికి సంబంధించి కూడా ఎఖ ఫిర్యాదు చేసింది.

## అస్సాంలో కాంగ్రెస్ అలర్ట్..



**డిస్పూర్:** అస్సాం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు కౌంట్‌డౌన్ సమీపిస్తున్న తరుణంలో రాజకీయ రసవత్తర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మే 4న ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో, తమ అభ్యర్థులను కాపాడుకునేందుకు కాంగ్రెస్ అధిష్టానం అప్రమత్తమైంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను కొట్టిపారేస్తూ, అస్సాంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది తామేనని ధీమా వ్యక్తం చేస్తోంది. బీజేపీ వల నుంచి అభ్యర్థులను కాపాడేందుకు ట్రబుల్ షూటర్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్ సహా సీనియర్ నేతలను హుటాహుటిన రంగంలోకి దించింది.

**కాంగ్రెస్ క్యాంపులోకి బీజేపీ వల?**

ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో బీజేపీ తమ అభ్యర్థులను ప్రలోభపెట్టేందుకు ప్రయత్నిస్తోందని డీకే శివకుమార్ ఆరోపించారు. శనివారం గౌహతిలో జరిగిన ఆరు పార్టీల ప్రతిపక్ష కూటమి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు మార్పు కోరుకున్నారని, తమ అభ్యర్థులను కాపాడుకోవడానికి తాము పూర్తి అప్రమత్తంగా ఉన్నామని స్పష్టం చేశారు. బీజేపీకి గెలుపుపై నమ్మకం ఉంటే తమ నేతలను ఎందుకు సంప్రదిస్తుందని ఆయన సూటిగా ప్రశ్నించారు.

**ఎగ్జిట్ పోల్స్ అబద్ధం.. 75 సీట్లు మావే!**

ఎన్డీఏ కూటమికి 88 నుంచి 100 స్థానాలు వస్తాయన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాలను కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ఎగ్జిట్ పోల్స్ కేవలం అధికారులపై, ప్రతిపక్షాలపై ఒత్తిడి తెచ్చేందుకేనని విమర్శించారు. ప్రతిపక్ష కూటమి కచ్చితంగా 70 నుంచి 75 స్థానాలు (మొత్తం 126 సీట్లలో) గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కౌంటింగ్ రోజున అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున, ఢిల్లీ, గౌహతిలలో ప్రత్యేక లీగల్ సెల్స్ ఏర్పాటు చేసినట్లు శివకుమార్ తెలిపారు.

# కొరత లేదంటూనే బ్లాక్?

**కరీంనగర్ :** పశ్చిమాసియా యుద్ధం పేరుతో గ్యాస్ సిలిండర్లపై కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచుతూ ప్రజలపై పెనుభారం మోపుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే మోదీ బాదుడుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏకంగా ప్రతినెలా రూ.50 కోట్ల భారం మోయాల్సి వస్తోంది. ఈ విషయంలో కేంద్రం చెబుతున్న మాటలకు, పెంచుతున్న ధరలకు ఏమాత్రం పొంతన ఉండడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గృహావసరాల సిలిండర్లపై ఇటీవల పెంచిన ధరలతో ఇప్పటికే నెలకు దాదాపు రూ.10 కోట్ల భారం మోస్తుండగా, తాజాగా పెరిగిన కమర్షియల్ సిలిండర్ ధరలు వ్యాపారులకు శరాఘాతంగా మారాయి. కేవలం ఐదు నెలల్లో ఆరు సార్లు పెరగడం ఒక ఎత్తయితే.. 2025 డిసెంబర్‌తో పోల్చి చూస్తే కమర్షియల్ సిలిండర్ ధర అమాంతం రూ.1513 పెరిగింది. ఈ పెంపు వల్ల ఇక నుంచి ప్రతినెలా దాదాపు రూ.40 కోట్ల అదనపు భారం వ్యాపార రంగాలపై పడనున్నది. ఈ భారాన్ని తిరిగి ప్రజలపై వేయడానికి ఆయా హోటళ్లు రెస్టారెంట్లు సిద్ధమవుతున్నాయి. ఇదిలా ఉండగా.. త్వరలోనే డొమెస్టిక్ ధరలు కూడా భారీగా పెరుగుతాయన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. పశ్చిమాసియా యుద్ధం పేరుతో గత మార్చిలో గృహావసరాలకు వినియోగించే సిలిండర్‌పై రూ.60 పెంచిన విషయం తెలిసిందే. అయితే, ఆ తదుపరి కూడా మరోసారి డొమెస్టిక్ సిలిండర్ల ధరలు పెంచే దిశగా కేంద్రం ప్రయత్నాలు ప్రారంభించినట్లుగా వార్తలు వచ్చాయి. అయితే.. ఐదు రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పెంచకుండా ఆపినట్టు తెలుస్తోంది. డొమెస్టిక్ సిలిండర్లపై గ్యాస్ ధరలు పెంచబోమంటూ కేంద్రం ప్రకటనలు ఇస్తున్నా నమ్మశక్యంగా లేవన్న విమర్శలు వస్తున్నాయి. గత మార్చిలో రూ.60 పెంపునకు ముందు కూడా ఇదే విషయం చెప్పింది. కానీ, రాత్రికి రాత్రే అమాంతంగా పెంచింది. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం ఉన్న గణాంకాల ప్రకారం 10,87,360 కనెక్షన్లు ఉన్నాయి. గృహ వినియోగానికి 14.2 కిలోల సిలిండర్ ధర రూ.925 ఉండగా పెంచిన రూ.60తో కలిపి చూస్తే ఆ ధర రూ.985కి చేరింది. నెలకు ఒక సిలిండర్ చొప్పున బుక్ చేసుకున్నా.. పెరిగిన ధరల ప్రకారం ప్రజలపై నెలకు దాదాపు రూ.9 కోట్ల నుంచి రూ.10 కోట్ల భారం పడుతుంది. అయితే, ఇది ఇక్కడితో ఆగే పరిస్థితి లేదని నిపుణులు పేర్కొంటున్నారు. పశ్చిమాసియా యుద్ధం పూర్తిగా సమసిపోలేదని, అది ఏ రూపంలో అయినా ఉండొచ్చన్న వార్తలు వస్తున్నాయి. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లోనూ ఎన్నికలు పూర్తయ్యాయి. వాటి ఫలితాలు ఈనెల 4న వెలువడనున్నాయి. ఫలితాలు ఎలా ఉన్నా.. ఆ తదుపరి డొమెస్టిక్ రేట్లు పెరుగుతాయన్న చర్చే ప్రస్తుతం జరుగుతోంది.

**కమర్షియల్‌పై నెలకు రూ.40 కోట్ల భారం**

ఇప్పుడు కమర్షియల్ సిలిండర్ పేరు చెబితే.. వ్యాపారులు బెదిరిపోతున్నారు. ఇంత రేట్లు పెరిగినా సజావుగా లభ్యం కావడం లేదు. అంతా బ్లాక్‌మార్కెట్‌కు తరలుతున్నాయి.



పెరిగిన భారమే భరించలేని పరిస్థితుల్లో ఉంటే.. ఇక మళ్లీ బ్లాక్‌లో ఒక్కో సిలిండర్‌పై రూ.వెయ్యి నుంచి రూ.రెండు వేల వరకు అదనపు భారం భరించాల్సి వస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నిజానికి 2025 డిసెంబర్ 1 నాటికి 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ.1801.50గా ఉంది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు కేంద్రం ఆరు సార్లు ఇబ్బడి ముబ్బడిగా ధరలు పెంచింది. 2025 డిసెంబర్‌కు నేటి ధరకు తాజాగా, పెరిగిన రూ.993ను కలుపుకొని మొత్తంగా రూ.1513 పెరగగా, ఒక్కో కమర్షియల్ సిలిండర్ ధర రూ.3,314కు చేరింది. ఉమ్మడి జిల్లాలో 2,62,936 కమర్షియల్ కనెక్లన్లు ఉండగా, తాజాగా ఒక్కో సిలిండర్‌పై పెంచిన భారాన్ని పరిగణలోకి తీసుకొని చూస్తే నెలకు ఒక్కటి బుక్ చేసినా ప్రతినెలా రూ.50 కోట్ల అదనపు భారం పడనుంది. ఈ వ్యవస్థ ఇక్కడితో ఆగడం లేదు. ఇంత పెద్ద మొత్తంలో ధరలు పెంచినా.. డిమాండ్ మేరకు కమర్షియల్ సిలిండర్లు సరఫరా కావడం లేదు. కారణం ఏమిటంటే.. బ్లాక్‌కు తరలుతున్నాయి. అక్కడ ఉన్న ధరపై అదనంగా రూ.వెయ్యి నుంచి రూ.రెండు వేల వరకు చెల్లిస్తేనే లభ్యమవుతున్నాయి. ప్రభుత్వం అధికారికంగా పెంచిన రేట్లు ఒకవైపు.. బ్లాక్ మార్కెట్‌లో దోచుకుంటున్నతీరు మరోవైపు కలిపి ప్రస్తుతం వ్యాపార రంగాలకు తీవ్ర ఇబ్బందులను సృష్టిస్తోంది. గత జనవరి నుంచి ఏప్రిల్ చివరి వరకు రూ.200 నుంచి రూ.300 వరకు పెంచుతూ వచ్చిన కేంద్రం మే 1న మాత్రం ఏకంగా ఒక్కో సిలిండర్‌పై రూ.993 పెంచడం పెద్ద గుది బండగా మారింది. పెరుగుతున్న కమర్షియల్ ధరలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే పలు రకాల ఫుడ్‌ఐటమ్స్‌పై ధరలు పెంచిన రెస్టారెంట్లు, హోటల్ నిర్వాహకులు ఇప్పుడు మరింత పెంచే దిశగా చూస్తున్నారు. ధరలు పెంచకుండా భారాన్నిమోసే పరిస్థితి తమకు లేదంటున్నారు. ప్రధానంగా చిరు వ్యాపారులపై ఈ ప్రభావం తీవ్రంగా ఉండే పరిస్థితి కనిపిస్తోంది.

**పొంతన లేని మాటలు**

పశ్చిమాసియా యుద్ధ ప్రభావం మనపై పడకుండా చూసుకుంటున్నామని, గ్యాస్, పెట్రోలు ఉత్పత్తులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని మోదీ సర్కారు పదే పదే చెబుతూ వచ్చింది. కానీ, ఆచరణలో చూస్తే మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే గృహావసరాలకు సంబంధించిన ఒక్కో సిలిండర్‌పై రూ.60 పెంచిన కేంద్రం మరింత పెంచే దిశగా ఆలోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. రూ.60 పెరిగిన తర్వాత కూడా గ్యాస్ సరఫరాపై ఆంక్షలు మాత్రం తొలగలేదు. డిమాండ్ మేరకు సరఫరా కావడం లేదు. ఒకవైపు కొరత లేదంటూ చెపుతూనే మరోవైపు ఆంక్షలు కొనసాగిస్తున్న తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇక కమర్షియల్ సిలిండర్ విషయంలో మాత్రం వ్యాపార వర్గాలకు కేంద్రం షాక్‌ల మీద షాక్‌లు ఇస్తోంది. రెస్టారెంట్లు, హోటళ్లలో రేట్లు పెంచితే తద్వారా విక్రయాలు తగ్గుతాయని, వచ్చే వినియోగదారుల సంఖ్య తగ్గుతుందని పేర్కొంటున్నారు. పోనీ పెరిగిన ధరలను చూస్తే పెంచక తప్పే పరిస్థితి లేదన్న ఆవేదన వారిలో వ్యక్తమవుతోంది. నిజానికి గ్యాస్ కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెపుతున్న మోదీ సర్కారు.. ధరలు పెంచుతూ పోవడం వల్ల ఈ భారం తిరిగి ప్రజలపైనే పడుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ఆకాశంలో కారు మబ్బులు.. వణుకుతున్న అన్నదాత

**జూలూరుపాడు :** నింగి నిండా కారుమబ్బులు.. వీస్తున్న ఉగ్రరూప వడగాల్పులు.. రోడ్డు మీద మట్టిని రజనులా ఎగరేస్తున్న గాలి దుమారం.. ఇదీ శనివారం మధ్యాహ్నం జూలూరుపాడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం వద్ద కనిపించిన భీతావహ దృశ్యం. వర్షం ఇంకా పడలేదు, కానీ పడే సూచనలు స్పష్టంగా కనిపిస్తుండటంతో, చేతికొచ్చిన పంట ఏమైపోతుందోనన్న భయం రైతును ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. సాధారణంగా ఎండకు ఆరబోయాల్సిన మొక్కజొన్నలు ఇప్పుడు దుమ్ము ధూళికి బలవుతున్నాయి. ఒక్కసారిగా వీచిన గాలులకు రోడ్డుపై ఉన్న మట్టి, చెత్తాచెదారం కొనుగోలు కేంద్రంలోని పంటపైకి చేరుతుండటంతో రైతులు హుటాహుటిన పట్టాలు కప్పాల్సి వచ్చింది. గింజ నాణ్యత దెబ్బతింటే కొనుగోలు అధికారులు అభ్యంతరాలు చెబుతారన్న ఆందోళనతో వాన రాకముందే రైతులు నానా యాతన పడుతున్నారు. ఆకాశం వైపు చూస్తూ, “వద్దు నాయనా.. ఇప్పుడే కురవద్దు” అని వేడుకుంటున్న దృశ్యాలు అక్కడి వారిని కలచివేస్తున్నాయి. మండలంలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే జల్లులు పడడంతో, ఇక్కడ కూడా ఏ క్షణమైనా వాన ముంచెత్తుతుందన్న భయంతో రైతులు పట్టాలను కప్పి పంటను రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే సహకార సంఘం ఆవరణ 5 అడుగుల లోతులో ఉండడం ఇప్పుడు శాపంగా మారింది. వాన పడితే నీరంతా ఇక్కడికే వచ్చి చేరుతుంది. పంట తడవక ముందే తడిసిపోతుందన్న భయం రైతును మానసికంగా కుంగదీస్తోంది. 15 రోజులుగా ధాన్యం ఆరబోసి ఉన్నా లారీలు రాకపోవడంతో ఆ పట్టాల కిందే పడిగాపులు కాస్తూ అన్నదాతలు తమ ప్రాణప్రదమైన పంటను కాపాడుకుంటున్నారు. కేంద్రం ప్రారంభించి 20



రోజులు కావస్తున్నా కేవలం ఒక్క లోడు మాత్రమే వెళ్లడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది. తాము ఇక్కడ వానకు, ఎండకు, దుమ్ముకు పడి ఉంటుంటే అధికారులు మాత్రం కదలడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆకాశం మేఘావృతమై గాలి దుమారం రేగుతున్నా యంత్రాంగంలో చలనం లేకపోవడం గమనార్హం. ?పంట పండించడం ఒక ఎత్తయితే, దానిని విక్రయించడం మరో యుద్ధంలా మారింది. ప్రకృతి ప్రకోపించక ముందే అధికారులు స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయకపోతే, ఈ లోతట్టు ప్రాంతంలోని మొక్కజొన్న రాశులు నీటి పాలు కాక తప్పదు. అన్నదాత కళ్లల్లో కనిపిస్తున్న ఈ ఆందోళన తీరాలంటే, తక్షణమే లారీలను పంపి ధాన్యాన్ని తరలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు వేడుకుంటున్నారు.

# కాంగ్రెస్ మోసాన్ని బయటపెట్టడానికే
# బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సు

**వరంగల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నందుకు నిరసనగా ఈనెల 6న రైతు సంగ్రామ సదస్సు ను నిర్వహిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ వెల్లడించారు. హనుమకొండలోని హంటర్ రోడ్‌లో నిర్వహించనున్న రైతు సంగ్రామ సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆదివారం వరంగల్ ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2022 మే 6న వరంగల్‌లో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ పేరుతో రైతులకు హామీలు ఇచ్చారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఒక బాధ్యత కలిగిన ప్రతిపక్ష పార్టీగా, కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ మోసాన్ని బయటపెట్టడానికే నిర్వహిస్తున్న వరంగల్ రైతు సంగ్రామ సదస్సును విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని వెల్లడించారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ప్రతి గ్రామం నుంచి రైతు ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.



## నిందితులను పట్టుకుంటాం.. కరీంనగర్ సీపీ వెల్లడి



కరీంనగర్ పీఎంజే జ్యువెలరీ షాపులో దోపిడీ కేసు వివరాలను కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మీడియాకు వెల్లడించారు. ఐదుగురు తుపాకులతో ప్రవేశించారని తెలిపారు. బంగారం కొనుగోలు చేస్తున్నట్లు ప్రవర్తించి తుపాకులతో బెదిరించారని పేర్కొన్నారు. వారిలో నలుగురు నాలుగు రౌండ్లు ఫైరింగ్ చేశారని చెప్పారు. ఈ ఘటనలో నలుగురు సిబ్బంది గాయపడ్డారని అన్నారు. దోపిడీ తర్వాత వెపన్స్‌ను వారి వెంటనే తీసుకెళ్లారని వివరించారు. ఈ దోపిడీకి సంబంధించి సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నామని సీపీ తెలిపారు. నిందితులను కచ్చితంగా పట్టుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. నిందితుల కోసం విస్తృతంగా గాలిస్తున్నామని చెప్పారు. మరోవైపు ఈ ఘటనపై మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీవ్రంగా మండిపడ్డారు. 24 గంటల్లోగా నిందితులను పట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కాల్పుల ఘటన ప్రభుత్వ వైఫల్యమే అని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని అన్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 10.45 గంటల ప్రాంతంలో జ్యోతినగర్‌లోని పీఎంజే జ్యువెలరీ సిబ్బంది షాపు తెరిచి లాకర్ల నుంచి డిస్‌ప్లేలో నగలు పెడుతున్నారు. ఆ సమయంలో రెండు బైక్‌లపై ఐదుగురు దుండగులు షాపులోకి ప్రవేశించారు. తుపాకులు చూపించి నగలు ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించారు. వారిని సిబ్బంది అడ్డుకునేందుకు ప్రయత్నించగా.. వారిపై 7-8 రౌండ్ల్ కాల్పులు జరిపారు. అనంతరం పెద్ద బ్యాగ్‌లో బంగారు నగలను తీసుకుని పరారయ్యారు. ఈ కాల్పుల్లో నలుగురు గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. జ్యువెలరీ షాపులో దోపిడీ గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించారు. ఘటనాస్థలిలో కొన్ని బుల్లెట్ షెల్స్, తుపాకీ మ్యాగజైన్ స్వాధీనం చేసుకున్నారు.

## మరణంలోనూ వీడని ప్రేమ బంధం..!



మల్లాపూర్ మే 3: వయసు నిండిన ఓ యువతి, యువకుడి ప్రేమ బంధం చివరికి మరణంలో సైతం వీడలేదు. గత కొంతకాలంగా ఒకరినొకరు ప్రేమించుకుని చివరికి పెద్దలను సైతం ఒప్పించి కొద్ది రోజుల్లో పెళ్లి పీటలు ఎక్కాల్సిన కాబోయే దంపతుల జంట ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలో చోటుచేసుకుంది. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం పాతదామరాజపల్లి గ్రామానికి చెందిన మక్కల సాయికుమార్ (21) అనే యువకుడు సిరిపూర్ గ్రామానికి చెందిన ఓల్లెపు శృతి (19) ఇద్దరు గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. పెండ్లి విషయంలో కుటుంబ సభ్యులను ఒప్పించినప్పటికీ ఏమాత్రం ఫలితం లేక పోయింది. ఇక్కడి పరిస్థితులు అనుకూలించగా జీవనోపాధి నిమిత్తం సాయికుమార్ గత 8 నెలల క్రితం గల్ఫ్ దేశమైన బెహరాన్ కి వెళ్లి కార్మికుడిగా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. తాను అక్కడే ఉండగా ఇక్కడున్న పెద్దలతో మాట్లాడి అందరిని ఒప్పించి రెండు నెలల క్రితం ఎంగేజ్మెంట్ చేసుకున్నాడు. గల్ఫ్ దేశంలో అక్కడి కంపెనీ యాజమాన్యం ఒత్తిడి భరింపలేక మే 1న గదిలోని ఉరేసుకొని ఆత్మ చేసుకుని మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న శృతి ఒకసారిగా కలత చెంది ఎన్నో అష్ట కష్టాలు పడి పెండ్లి చేసుకుందామన్న నేపథ్యంలో మరణ వార్త విని శోకసముద్రంలోకి మునిగిపోయింది. చేసేదేమీ లేక తీవ్ర మనస్థాపం గురై సిర్పూర్ గ్రామంలోని తన ఇంటి వద్దనే ఉరేసుకొని మరణించింది. ఈ ఆత్మహత్యల సంఘటనలపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పెళ్లి పీటలు ఎక్కాల్సిన కాబోయే నవ దంపతులు ఇద్దరు మృతి చెందడం పట్ల బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తుల రోదనలు మిన్నంటాయి. ఈ సంఘటన మల్లాపూర్ మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## ఇందుర్తి ఎల్లమ్మ ఆలయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పూజలు



**చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో కరీంనగర్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శివకుమార్-ప్రణీత దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని గౌడ సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతపూల నరేందర్, ఉప సర్పంచ్ అనిల్ కుమార్, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి, జర్నలిస్ట్ గుడికందుల దాసు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, గౌడ సంఘ నాయకులు గట్టు రమేష్, బుర్ర స్వామి, ఆకుల శ్రీనివాస్, గట్టు మొగిలి, బుర్ర పరశురాములు, బత్తిని శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సుమంత్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లోని జ్యువెలరీ షాపులో కాల్పులు.. భారీగా నగలు ఎత్తుకెళ్లిన దుండగులు

కరీంనగర్ జిల్లాలో దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. జ్యోతినగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ షాపులోకి ఐదుగురు దుండగులు తుపాకులతో చొరబడ్డారు. సిబ్బందిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి అందినకాడికి బంగారు నగలను దోచుకెళ్లారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 10.45 గంటల ప్రాంతంలో జ్యోతినగర్‌లోని పీఎంజే జ్యువెలరీ సిబ్బంది షాపు తెరిచి లాకర్ల నుంచి డిస్‌ప్లేలో నగలు పెడుతున్నారు. ఆ సమయంలో రెండు బైక్‌లపై ఐదుగురు దుండగులు షాపులోకి ప్రవేశించారు. తుపాకులు చూపించి నగలు ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించారు. వారిని సిబ్బంది అడ్డుకునేందుకు ప్రయత్నించగా.. వారిపై 7-8 రౌండల్ కాల్పులు జరిపారు. అనంతరం పెద్ద బ్యాగ్‌లో బంగారు నగలను తీసుకుని పరారయ్యారు. ఈ కాల్పుల్లో నలుగురు గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. జ్యువెలరీ షాపులో దోపిడీ గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించారు. ఘటనాస్థలిలో కొన్ని బుల్లెట్ షెల్స్, తుపాకీ మ్యాగజైన్ స్వాధీనం చేసుకున్నారు.

## రెండు వారాల పాటు మైదాను తినడం మానేస్తే

# శరీరంలో జరిగే మార్పులు ఇవే



మైదా (=వటఱఅవస ఖీశ్రీశీబతీ) మనకు తెలియకుండానే రోజువారీ ఆహారంలో భాగమైపోయిన పదార్థం. బ్రెడ్, బిస్కెట్లు, నూడుల్స్, కేకులు, పేస్ట్రీలు వంటి అనేక వంటకాలలో దీన్ని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. రుచిగా ఉన్నప్పటికీ, ఇందులో పోషకాలు తక్కువగా ఉండటం, జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉండడంతో, ఆరోగ్య నిపుణులు దీనిని పరిమితం చేయాలని సూచిస్తున్నారు. అందుకే కొందరు కొంతకాలం మైదాను పూర్తిగా మానేసి శరీరంలో వచ్చే మార్పులను గమనిస్తున్నారు. కేవలం రెండు వారాల పాటు మైదా తీసుకోకుండా ఉంటే కొన్ని స్పష్టమైన మార్పులు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

**జీర్ణ వ్యవస్థకు..**

మైదాను ఆహారం నుంచి తొలగించడంతో జీర్ణక్రియలో మెరుగుదల కనిపిస్తుంది. ఫైబర్ లేని మైదా జీర్ణక్రియను మందగింపజేస్తుంది. దానికి బదులుగా సంపూర్ణ ధాన్యాలు, పండ్లు, కూరగాయలు తీసుకుంటే ఉబ్బరం తగ్గి, పొట్ట తేలికగా అనిపిస్తుంది. అలాగే శక్తి స్థాయిలు స్థిరంగా మారుతాయి. మైదాతో తయారైన పదార్థాలు రక్తంలో చక్కెరను వేగంగా పెంచి, వెంటనే తగ్గిస్తాయి. దీంతో అలసట, నీరసం వస్తాయి. మైదా మానేయడం వల్ల ఈ మార్పులు తగ్గి, శక్తి స్థాయి సంతులితంగా ఉంటుంది. ఆకలి కూడా నియంత్రణలోకి వస్తుంది. మైదా ఎక్కువసేపు తృప్తిని ఇవ్వదు కాబట్టి తరచూ తినాలనిపిస్తుంది. కానీ ఫైబర్, ప్రోటీన్ ఉన్న ఆహారం తీసుకుంటే ఎక్కువసేపు నిండుగా అనిపించి అనవసరంగా తినడం తగ్గుతుంది. బరువు నియంత్రణలో కూడా ఇది సహాయపడుతుంది.

**చర్మ సంరక్షణకు..**

మైదా పదార్థాల్లో ఎక్కువగా ఖాళీ క్యాలరీలు, చక్కెరలు, కొవ్వు ఉంటాయి. వీటిని తగ్గించడం వల్ల అదనపు క్యాలరీలు తగ్గి, కొంతవరకు బరువు నియంత్రణలోకి వస్తుంది. ఉబ్బరం కూడా తగ్గినట్లు అనిపిస్తుంది. చర్మంపై కూడా స్వల్ప మార్పులు కనిపిస్తాయి. ప్రాసెస్డ్ ఆహారం తగ్గించడంతో శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ తగ్గి, మొటిమలు లేదా చర్మ సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. మైదా మానేసిన మొదటి రోజుల్లో తినాలనే కోరికలు పెరగవచ్చు. ముఖ్యంగా బ్రెడ్, బేకరీ పదార్థాలు ఎక్కువగా తీసుకునే వారికి ఇది సహజమే. అయితే కొద్ది రోజుల్లోనే శరీరం అలవాటు పడడంతో ఈ కోరికలు తగ్గిపోతాయి. మైదా పిండిని మానేయడం వల్ల ఈ విధంగా మన శరీరంలో అనేక మార్పులు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

**వీటిని తీసుకోవాలి..**

మైదాను మానేటప్పుడు దానికి బదులుగా సంపూర్ణ గోధుమలు, జొన్నలు, రాగులు, ఓట్స్, పప్పులు వంటి పోషకాహారం తీసుకోవడం అవసరం. కేవలం మైదాను మానేయడం సరిపోదు, మొత్తం ఆహార నాణ్యతను మెరుగుపరచడం ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. రెండు వారాల పాటు మైదాను దూరం పెట్టడం ద్వారా శరీరంలో వచ్చే చిన్న మార్పులను గమనించవచ్చు. ఇది కఠిన నియమం కాదు, కానీ మన ఆహారం శరీరంపై ఎలా ప్రభావం చూపుతుందో అర్థం చేసుకునేందుకు మంచి అవకాశమని నిపుణులు సూచిస్తున్నారు.

## స్ట్రెస్ తగ్గించడానికి తక్షణం చేయగల సులభమైన పద్ధతులు ఏమిటి..?



నిద్రలేమి ఉన్నప్పుడు వెంటనే నిద్ర పట్టడానికి ఏమి చేయాలి? ఆందోళన వచ్చినప్పుడు వెంటనే ఎలా తగ్గించుకోవాలి? ఐదు నిమిషాల్లో మనసును ప్రశాంతంగా చేసుకోవడం ఎలా? శ్వాస వ్యాయామాలు స్ట్రెస్ తగ్గించడంలో ఎలా సహాయపడతాయి? రాత్రి నిద్రకు ముందు చేయాల్సిన అలవాట్లు ఏమిటి? ఎక్కువగా ఆలోచించడం ఎలా తగ్గించాలి?ఫోన్, స్క్రీన్ వాడకం నిద్రపై ఎలా ప్రభావం చూపుతుంది? ధ్యానం వెంటనే రిలాక్స్ కావడానికి సహాయ పడుతుందా? ఆందోళన సమయంలో మనసును మళ్లించడం ఎలా? స్ట్రెస్ ఉన్నప్పుడు ఏ ఆహారం తీసుకోవాలి? నిద్రలేమి సమస్యకు సహజ పరిష్కారాలు ఏమిటి? శరీరం, మనసు రిలాక్స్ కావడానికి బెస్ట్ టెక్నిక్స్ ఏవి? మ్యూజిక్ లేదా సౌండ్స్ స్ట్రెస్ తగ్గించడంలో ఉపయోగ పడతాయా? రోజువారీ జీవితంలో స్ట్రెస్‌ని ఎలా కంట్రోల్ చేయాలి? ఒక్కసారిగా ఆందోళన వచ్చినప్పుడు వెంటనే ఏమి చేయాలి?

రాత్రి పడుకున్న తర్వాత కూడా ఆలోచనలు ఆగకపోతే ఎలా నియంత్రించాలి? స్ట్రెస్ వల్ల శరీరంపై వచ్చే లక్షణాలు ఏమిటి? నిద్రపోవడానికి ముందు ఏవి చేయకూడదు?కాఫీ లేదా టీ ఎక్కువగా తాగితే నిద్రపై ప్రభావం ఉంటుందా? యోగా ద్వారా స్ట్రెస్ తగ్గించుకోవచ్చా? ఏ ఆసనాలు మంచివి? రోజు ఎంతసేపు ధ్యానం చేస్తే మంచి ఫలితం వస్తుంది? పనిలో ఒత్తిడిను ఎలా మేనేజ్ చేయాలి? ఎక్కువగా ఆలోచించడం ఆపడానికి ఏ టెక్నిక్స్ ఉపయోగపడతాయి? ఆందోళన వల్ల గుండె వేగంగా కొట్టుకోవడం సాధారణమేనా?రాత్రి నిద్ర మధ్యలో మేల్కొన్నప్పుడు మళ్లీ నిద్రపోవడానికి ఏమి చేయాలి? మొబైల్ ఫోన్ వాడకం నిద్రలేమికి ఎలా కారణమవుతుంది? స్ట్రెస్ తగ్గించడానికి ఏ పండ్లు, ఆహారం మంచివి? ప్రకృతి దగ్గర గడపడం మానసిక ప్రశాంతతకు ఎలా సహాయపడుతుంది? రోజువారీ వ్యాయామం నిద్రను ఎలా మెరుగుపరుస్తుంది? ఆందోళన ఎక్కువైతే డాక్టర్‌ను ఎప్పుడు సంప్రదించాలి? మ్యూజిక్ థెరపీ నిజంగా స్ట్రెస్ తగ్గిస్తుందా? డీప్ బ్రీదింగ్ ఎలా చేయాలి? రోజుకు ఎంతసేపు స్క్రీన్ టైమ్ ఉండాలి? నిద్రలేమి వల్ల దీర్ఘకాలంలో వచ్చే సమస్యలు ఏమిటి? స్ట్రెస్ తగ్గించడానికి హాబీలు ఎంతవరకు సహాయపడతాయి? ఉదయం అలవాట్లు మానసిక ఆరోగ్యంపై ఎలా ప్రభావం చూపుతాయి? ఆందోళన సమయంలో శరీరాన్ని రిలాక్స్ చేయడానికి ఏమి చేయాలి? నిద్రకు సరైన టైమ్ ఏమిటి?మైండ్ ఫుల్‌నెస్ (ఎఱఅఎటబశ్రీఅవంం) అంటే ఏమిటి? అది ఎలా ఉపయోగపడుతుంది? అనే అంశాలను గురించి ప్రముఖ వైద్యనిపుణులు డా.విక్రాంత్ సింగ్ ఠాకూర్ సాక్షి లైఫ్ కు వివరించారు. ఆ విశేషాలు ఈ కింది వీడియో చూసి తెలుసుకోండి..

# ఆరోగ్యానికి మేలే అయినా..



వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరికీ అత్యంత అవసరం. ఈ నేపథ్యంలో కొబ్బరి నీళ్లు చాలా మందికి సహజ శీతల పానీయంగా మారుతుంది. అయితే ఇటీవలి కాలంలో ఇది నిజంగా అంత ఉపయోగకరమా? లేక సోషల్ మీడియా ప్రభావంతో అతిగా ప్రాచుర్యం పొందిందా? అనే చర్చ కూడా ఎక్కువగా జరుగుతోంది. దేశంలో చాలా ప్రాంతాల్లో కొబ్బరి నీటిని కేవలం వేసవిలోనే కాకుండా సంవత్సరమంతా తాగుతారు. వీటిలో ఉండే ఎలక్ట్రోలైట్స్ శరీరానికి అవసరమైన ద్రవ సమతౌల్యాన్ని అందించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల ఇవి కండరాల నొప్పులను తగ్గించడంలో, డీహైడ్రేషన్‌ను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఒక గ్లాస్ కొబ్బరి నీటిలో ఒక మీడియం సైజు అరటిపండుతో సమానమైన లేదా అంతకంటే ఎక్కువ మొత్తంలో పొటాషియం ఉంటుంది. అదేవిధంగా కొబ్బరి నీటిలో మెగ్నీషియం, కాల్షియం వంటి ఖనిజాలు కూడా కొంతమేర లభిస్తాయి. ఇవి చెమట ద్వారా కోల్పోయే ఖనిజాలను భర్తీ చేయడంలో సహాయపడతాయి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఇది తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉండటం. సోడాలు, ప్రాసెస్ చేసిన జ్యూస్‌లతో పోలిస్తే ఇందులో చక్కెర శాతం తక్కువగా ఉంటుంది (సుమారు 4-6 శాతం). అందువల్ల ఇది ఆరోగ్యకరమైన పానీయంగా పరిగణించబడుతుంది. అయితే తాజా కొబ్బరి నీరే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్యాకేజ్డ్ రూపంలో వచ్చే కొబ్బరి నీటిలో మైక్రోప్లాస్టిక్స్, ప్రిజర్వేటివ్స్, కృత్రిమ రుచులు కలిసే అవకాశం ఉండటం వల్ల దాని పోషక విలువలు తగ్గిపోతాయి. అంతేకాకుండా పరిశోధనలు చెబుతున్నట్లు, సాధారణంగా కూర్చునే జీవనశైలి ఉన్నవారికి ఇది సాధారణ నీటితో పోలిస్తే ప్రత్యేక ప్రయోజనం ఇవ్వదు.

**సంప్రదాయ పానీయాలను మరువద్దు..**

ఇక సంప్రదాయ పానీయాలు కూడా కొబ్బరి నీటికి సమానంగా లేదా మరింత ప్రయోజనకరంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. చాస్ (మజ్జిగ) ప్రోబయోటిక్ గుణాలు కలిగి ఉండి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సత్తు పానీయం శక్తిని నిలకడగా అందిస్తుంది. బేల్ శర్బత్ వంటి పానీయాలు వేడి వల్ల కలిగే జీర్ణ సమస్యలను తగ్గించడంలో ఉపయోగపడతాయి. ఇవి తక్కువ ఖర్చుతో లభించడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. అయితే కొబ్బరి నీటిని అధికంగా తీసుకోవడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కూడా ఎదురయ్యే అవకాశం ఉంటుంది.

ముఖ్యంగా ఇందులో పొటాషియం అధికంగా ఉండటం వల్ల హైపర్‌కలీమియా అనే పరిస్థితి ఏర్పడి ప్రాణాపాయం కలిగిస్తుంది. అలాగే ఎక్కువగా తాగితే విరేచనాలు, గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయి.

**ఎంత పరిమాణంలో తాగాలి..**

ప్రీ-డయాబెటిస్ ఉన్నవారిలో కొబ్బరినీళ్లు షుగర్ స్థాయిలను పెంచే అవకాశం ఉందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. సోడియం తక్కువగా ఉండటం వల్ల కొన్ని ప్రత్యేక ఆరోగ్య సమస్యలున్నవారికి ఇది సరిపోదు. కాబట్టి కొబ్బరి నీటిని సరైన పరిమాణంలో మాత్రమే తీసుకోవడం మంచిది. సాధారణంగా ఆరోగ్యవంతులైన వ్యక్తులు రోజుకు సుమారు 100-150 మిల్లీలీటర్ల వరకు తీసుకోవచ్చు. ఖాళీ కడుపుతో తీసుకుంటే శరీరం దాని పోషకాలను మెరుగ్గా గ్రహిస్తుంది. కొబ్బరి నీరు ఒక సహజమైన, ఆరోగ్యకరమైన పానీయం అయినప్పటికీ ఇది ఏదైనా అద్భుత ఔషధం కాదు. ప్రాసెస్ చేసిన పానీయాలకంటే ఇది మెరుగైనదే కానీ, సాధారణ నీటిని పూర్తిగా భర్తీ చేయదు. ఆర్థికంగా చూస్తే కొంతమందికి ఇది ఖరీదైన ఎంపిక అవుతుంది. అందువల్ల శరీర అవసరాలు, అందుబాటు ఆధారంగా పానీయాలను ఎంచుకోవడం ఉత్తమం. వేసవిలో హైడ్రేషన్ ముఖ్యమని, పానీయం ఏదైనా కావచ్చు, కానీ మితిమీరకుండా తీసుకోవడం మరింత ముఖ్యమైందని నిపుణులు సూచిస్తున్నారు.




బిజినెస్

## అమ్మకాల్లో హవా.. టీవీఎస్ రికార్డ్!



టీవీఎస్ మోటార్ ఏప్రిల్‌లో 4,73,970 వాహనాలు విక్రయించింది. గతేడాది ఇదే నెలలో అమ్మిన 4,43,716 యూనిట్లతో పోలిస్తే ఇవి 7% అధికంగా ఉన్నాయి. టూ వీలర్స్ మొత్తం విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 6% పెరిగి 4,30,150 నుంచి 4,55,333 యూనిట్లకు చేరాయి. దేశీయ ద్విచక్ర వాహన విక్రయాల్లో 8 శాతం వృద్ధి సాధించింది. గతేడాది ఏప్రిల్‌లో 3,23,647 యూనిట్లుగా ఉన్న అమ్మకాలు, ఈ ఏడాది 3,48,545 యూనిట్లకు చేరాయి. గతేడాది 1,69,741 యూనిట్లుగా ఉన్న స్కూటర్ల విక్రయా లు, ఈసారి 24 శాతం వృద్ధితో 2,11,158 యూనిట్లకు పెరిగాయి. అయితే.. మోటార్‌సైకిళ్ల అమ్మకాల్లో వేగం కొంత తగ్గింది. గత ఏడాది ఏప్రిల్‌లో 2,20,347 యూనిట్లు అమ్ముడవగా, గత నెలలో ఆ సంఖ్య 2,00,039 యూనిట్లకు పరిమితమైంది.

## సాఫ్ట్‌వేర్ రంగంలో 18 ఏళ్ల అనుభవం.. ఏఐ దెబ్బకి మెక్‌డొనాల్డ్స్‌లో..



సాంకేతిక రంగంలో కృత్రిమ మేధ సంచలనాలు సృష్టిస్తోంది. ఈ ఏఐ కారణంగా ఉద్యోగాలు పోతాయనే ఆందోళన రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఈ క్రమంలో సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా ఏళ్ల అనుభవం ఉండి.. ఏఐ కారణంగా ఉద్యోగం కోల్పోయానంటూ ఓ వ్యక్తి పెట్టిన పోస్టు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఏఐ కారణంగా ఎనిమిది నెలల క్రితం తాను ఉద్యోగం కోల్పోయానంటూ ఆ వ్యక్తి తన పోస్టులో పేర్కొన్నాడు. తమ బృందంలో 12 మంది ఐటీ ఉద్యోగులం ఉండేవాళ్లమని, కంపెనీ మా అందరినీ తొలగించి కేవలం ఇద్దరు ఏఐ నిపుణులను నియమించుకుందని తెలిపాడు. 100కు పైగా ఉద్యోగాలకు అప్లై చేసినా జాబ్ దొరకలేదని వెల్లడించాడు. చివరకి కుటుంబ పోషణ కోసం ప్రస్తుతం మెక్‌డొనాల్డ్స్‌లో చేరినట్లు తెలిపాడు. తనకు తెలిసిన అనేక మంది అనుభవజ్ఞులైన ఇంజినీర్లు కూడా ప్రస్తుతం ఇదే సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలిపాడు. వారిలో కొందరు సంబంధంలేని ఉద్యోగాల్లో చేరినట్లు వెల్లడించాడు. ఈ పోస్టు తాజాగా నెట్టింట తీవ్ర చర్చకు దారి తీయగా.. నెటిజన్లు దీనిపై భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఆ ఇంజినీర్ ఆవేదనను సమర్థిస్తూ కామెంట్లు పెడుతుండగా. మరికొందరు అనుభవం ఉన్నవారు ఏఐ సాధనాలు నేర్చుకుంటే.. వారికి డిమాండ్ పెరుగుతుందని పేర్కొంటున్నారు.

# చమురు ఉత్పత్తి పెంపునకు ఒపెక్ ఓకే.. కానీ, కాగితాల మీదే!

ఇంటర్నెట్ డెస్క్: జూన్ నెలలో చమురు ఉత్పత్తి కోటాను పెంచేందుకు చమురు ఎగుమతి దేశాల సమాఖ్య ఒపెక్ం సూత్రప్రాయంగా అంగీకరించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే, ఇరాన్– అమెరికా వ్యవహారం కొలిక్కి రాకపోవడం, హర్మూజ్ జలసంధి ఇంకా తెరుచుకోకపోవడంతో వాస్తవంలో ఒపెక్ం దేశాలు చమురు ఉత్పత్తిని పెంచే పరిస్థితిలో లేవు. దీంతో ఈ అంగీకారం కేవలం కాగితాలకే పరిమితం కానుంది. ఫిబ్రవరి చివర్లో ప్రారంభమైన యుద్ధం కారణంగా ప్రపంచంలోనే చమురు రవాణాకు అత్యంత కీలక మార్గం 'హర్మూజ్ జలసంధి' మూతపడింది. దీనివల్ల చమురు ఎగుమతులు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియా, కువైట్, అల్జీరియా, కజకిస్థాన్, రష్యా, ఒమన్ దేశాలు ఆదివారం సమావేశమై చమురు ఉత్పత్తి పెంపునకు పచ్చజెండా ఊపాయి. రోజుకు 1,88,000 బ్యారెళ్ల మేర చమురు ఉత్పత్తిని పెంచాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిసింది. ఇటీవల ఈ సమాఖ్య నుంచి యూఏఈ వైదొలిగిన సంగతి తెలిసిందే. అంతకుముందు జరిగిన సమావేశంలోనూ చమురు ఉత్పత్తి కోటాను రోజుకు 2,06,000 బ్యారెళ్ల మేర పెంచడానికి ఒపెక్ం అంగీకరించింది. ఇలా ఉత్పత్తి పెంచేందుకు నిర్ణయించడం వరుసగా ఇది మూడోసారి. కాల్పుల విరమణ కొనసాగుతున్నా ఉద్రిక్తతలు సద్దుమణిగితే ఆ మేర ఉత్పత్తి పెంచడం సాధ్యమవుతుంది.



### ఒక్క బ్యారెలూ ఎగుమతి చేయలేదు

గల్ఫ్ దేశాల్లో ఒకటైన కువైట్ ఏప్రిల్ నెలలో ఒక్క బ్యారెల్ చమురు కూడా ఇతర దేశాలకు ఎగుమతి చేయలేదని ట్యాంకర్‌ట్రాకర్ వెబ్‌సైట్ పేర్కొంది. 1991 గల్ఫ్ వార్ తర్వాత నెల రోజుల్లో ఒక్క బ్యారెల్ చమురు కూడా ఎగుమతి చేయకపోవడం ఇదే తొలిసారి అని పేర్కొంది. ఎగుమతిని చేయనప్పటికీ.. ఉత్పత్తి చేసిన క్రూడాయిల్‌ను ఆ దేశం కొంతమేర స్టోరేజీ చేస్తోందని, మరికొంత క్రూడాయిల్‌ను రిఫైన్ ఉత్పత్తులుగా మారుస్తోందని ట్యాంకర్ ట్రాకర్ తెలిపింది.

# డీలాపడ్డ టెక్స్‌టైల్స్ ఎగుమతులు: కారణం ఇదే!

పత్తి వంటి కీలక ఉత్పత్తుల రవాణా (షిప్‌మెంట్‌లు)లో తగ్గుదల కారణంగా టెక్స్‌టైల్స్, గార్మెంట్ ఎగుమతులు 2025--26లో 2.2% తగ్గి 35.8 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) ఈ విషయాలు వెల్లడించింది. రూపాయిపరంగా కూడా గత ఆర్థిక సంవత్సరంలో ఎగుమతులు 2.1% తగ్గాయి. ఆర్థిక సంవత్సరంలో పత్తి టెక్స్‌టైల్స్ (--3.9%), రెడీమేడ్ దుస్తులు (--1.4%), కార్పెట్లు (--5.3%) వంటి ప్రధాన విభాగాల్లో తగ్గుదల ధోరణి కనిపించింది. అయితే హస్తకళల ఎగుమతులు మాత్రం స్వల్పంగా 1.5% పెరిగాయి. "రూపాయి, డాలర్ మారకం వృద్ధిలో వ్యత్యాసం ఒక వ్యవస్థాత్మక సమస్యకు సంకేతం. భారత్ విలువపరంగా ఎక్కువగా ఎగుమతులు చేస్తున్నప్పటికీ, అంతర్జాతీయంగా డాలర్ల రూపంలో తక్కువ ఆదాయం ఆర్జిస్తోంది. ఉదాహరణకు, మ్యాన్--మేడ్ టెక్స్‌టైల్స్ రూపాయి పరంగా 3.6% పెరిగినా, డాలర్ పరంగా 0.8% తగ్గాయి. అలాగే, గార్మెంట్స్ ఎగుమతులు రూపాయి పరంగా 2.9% పెరిగినా, డాలర్ పరంగా 1.4% క్షీణించాయి" అని జీటీఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ తెలిపారు. కరెన్సీ క్షీణత వల్లే




వృద్ధి కనిపిస్తోందే తప్ప పోటీ సామర్థ్యాల వల్ల కాదని ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి కీలకమైన గ్లోబల్ మార్కెట్లలో భారత్ విస్తరించలేకపోవడమో, లేదా మార్కెట్ వాటాను కోల్పోవడమో జరుగుతోందని, ముఖ్యంగా కారి?మక శక్తి ఎక్కువగా ఉండే రంగాల్లో ఇది ప్రస్ఫుటంగా ఉంటోందని వివరించారు.

# అపర కుబేరుడి చేతికి రాజస్థాన్ రాయల్స్.. రూ.15 వేల కోట్లకు కొనేశాడు..!

ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్ మరోసారి చేతులు మారింది. పంతొమ్మిదో సీజన్ ఆరంభానికి ముందు జైపూర్‌కు చెందిన ఈ ఫ్రాంచైజీని కల్ సొమాని గ్రూప్ కొనుగోలు చేయగా.. ఇప్పుడు బ్రిటన్‌లో నివసిస్తున్న ప్రవాస భారతీయుడు లక్ష్మి మిట్టల్ భారీ ధరకు దక్కించుకున్నాడు. 1.65 బిలియన్ డాలర్లకు (భారతీయ కరెన్సీలో రూ.15,660 కోట్లు) రాజస్థాన్ జట్టును ఈ వ్యాపార దిగ్గజం సొంతం చేసుకున్నాడు. ఐపీఎల్ మధ్యలోనే రాజస్థాన్ రాయల్స్‌కు కొత్త బాస్ చేతుల్లోకి వెళ్లింది. స్టీల్ వ్యాపారంలో దిగ్గజం లక్ష్మి మిట్టల్ కుటుంబం భారీ ధరకు రాజస్థాన్ యాజమాన్యం హక్కులు సాధించింది. ఫ్రాంచైజీలో 75 శాతం వాటా మిట్టల్ కుటుంబానిది కాగా.. సీరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు అడార్ పూనావాలా, మనోజ్ బడాలేలు సహ యజమానులుగా కొనసాగనున్నారు. ఐపీఎల్ ఆరంభ సీజన్ జట్లలో ఒకటైన రాజస్థాన్ రాయల్స్‌ను కొనుగోలు చేయడానికి కుటుంబ నేపథ్యమూ ఓ కారణమని లక్ష్మి మిట్టల్ తెలిపాడు. మాది రాజస్థాన్ కుటుంబం. అందుకే రాజస్థాన్ రాయల్స్‌ను కొనుగోలు చేశా. స్కూల్లో నేను క్రికెట్ ఆడాను. అప్పటి నుంచి నాకు క్రీడలంటే చాలా ఇష్టం. ఎందరో గొప్ప ఆటగాళ్లు రాజస్థాన్ జెర్సీని ధరించారు. యువతకు స్ఫూర్తిగా నిలిచిన భారత దిగ్గజాలూ రాజస్థాన్‌కు ఆడారు. సో.. నేను ఈ గొప్ప జట్టులో భాగం కావాలనుకున్నా. స్టేడియంలో మ్యాచ్ చూస్తూ అభిమానులతో కలిసి రాజస్థాన్ విజయాన్ని కాంక్షించేందుకు ఆతృతగా ఎదురు చూస్తున్నా అని లక్ష్మి మిట్టల్ ఒక



ప్రకటనలో వెల్లడించారు. పంతొమ్మిదో సీజన్‌కు ముందే రాజస్థాన్ ఫ్రాంచైజీ వేలంలో భారీ ధర పలికింది. బ్రిటన్‌కు చెందిన కల్ సొమనీ నాయకత్వంలోని సంఘం.. రాబ్ వాల్టన్(వాల్‌మార్ట్), ది హంప్ (ఫోర్డ్) కుటుంబాలు రాజస్థాన్ జట్టును హస్తగతం చేసుకున్నాయి. అయితే.. సీజన్ మధ్యలోనే అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తూ లక్ష్మి మిట్టల్ కుటుంబం అత్యధిక వాటాను కొనుగోలు చేసింది. 75 శాతం వాటాలో మిట్టల్ ఫ్యామిలీ ఫ్రాంచైజీలో పెద్దన్నలా వ్యవహరించనుంది. అడార్ పునావాలా 18 శాతం, మిగిలిన ఏడు శాతం వాటా మనోజ్ బడలే పేరున ఉంది.

## సునీల్ నరైన్ సరికొత్త చరిత్ర



కేకేఆర్ స్టార్ స్పిన్నర్ సునీల్ నరైన్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో 200 వికెట్లు తీసిన తొలి విదేశీ బౌలర్‌గా, ఓవరాల్‌గా మూడో బౌలగా రికార్డు నెలకొల్పాడు. ఒకే ఫ్రాంచైజీ తరఫున ఈ ఘనత సాధించిన ఏకైక బౌలర్‌గానూ రికార్డుల్లోకెక్కాడు. నరైన్ తన ఐపీఎల్ కెరీర్ ప్రారంభం నుంచి (2012) కేకేఆర్‌కు మాత్రమే ఆడాడు. ఐపీఎల్‌లో 200 వికెట్లు తీసిన మిగతా ఇ?ద్దరు బౌలర్లు చహల్ (228), భువనేశ్వర్ కుమార్ (215) ఒకటికి మించి ఫ్రాంచైజీలకు ప్రాతినిథ్యం వహించారు. నరైన్ తన 197 మ్యాచ్‌ల ఐపీఎల్ కెరీర్‌లో ఓ 5 వికెట్ల ప్రదర్శన, ఏడు 4 వికెట్ల ప్రదర్శనల సాయంతో 201 వికెట్లు తీశాడు. నరైన్ ఎకానమీ (6.79) టాప్–2 బౌలర్లు చహల్ (8.02), భువీ (7.68) కంటే తక్కువ ఉండటం? మరో రికార్డు. ఐపీఎల్ 2026లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఇవాళ్టి (మే 3) మధ్యాహ్నం మ్యాచ్‌లో నరైన్ ఈ చారిత్రక మైలురాయిని అధిగమించాడు. ఈ మ్యాచ్‌లో నరైన్ 4 ఓవర్లలో 31 పరుగులకు 2 వికెట్లు తీశాడు. తొలుత తీసిన సలీల్ అరోరా వికెట్ నరైన్‌కు డబుల్ సెంచరీ వికెట్. ఆతర్వాత అతను కీలకమైన ఇషాన్ కిషన్ వికెట్ కూడా తీసి సన్‌రైజర్స్‌ను భారీ దెబ్బ కొట్టాడు. మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేస్తున్న సన్‌రైజర్స్ కేకేఆర్ బౌలర్ల ధాటికి 17.3 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తుంది. నరైన్‌తో పాటు వరుణ్ చక్రవర్తి (4–0–36–3), వైభవ్ ఆరోరా (2.3–0–23–1) కార్తీక్ త్యాగి (3–0–24–1), గ్రీన్ (3–0–34–1), అనుకూల్ రాయ్ (1–0–8–1) సన్‌రైజర్స్‌ను ఇబ్బంది పెట్టారు. సన్‌రైజర్స్ ఇన్నింగ్స్‌లో ట్రవిస్ హెడ్ (61) అర్ధ సెంచరీతో సత్తా చాటగా.. ఇషాన్ కిషన్ (42) రాణించాడు. మిగతా ఆటగాళ్లలో అభిషేక్ శర్మ 15, క్లాసెన్ 11, స్మరణ్ రవిచంద్రన్ 4, అనికేత్ వర్మ 6, సలీల్ అరోరా 2, కమిన్స్ 10, శివాంగ్ కుమార్ 1 పరుగుకు ఔటయ్యారు. హర్షల్ పటేల్ 1, ఎషాన్ మలింగ 1 పరుగుతో క్రీజ్‌లో ఉన్నారు.

స్పోర్ట్స్

## చరిత్ర సృష్టించిన సీఎస్‌కే చిచ్చర పిడుగు



ఐపీఎల్–2026లో చెన్నై సూపర్ కింగ్స్ యువ ఆటగాడు కార్తీక్ శర్మ ఎట్టకేలకు తన బ్యాట్ ఝుళిపించాడు. ఈ ధనాధన్ లీగ్‌లో భాగంగా శనివారం చెపాక్ వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కార్తీక్ అద్భుతమైన హాఫ్ సెంచరీతో మెరిశాడు. 160 పరుగుల లక్ష్య చేధనలో అతడు కీలక ఇన్నింగ్స్ ఆడాడు. రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. మొత్తంగా 40 బంతులు ఎదుర్కొన్న కార్తీక్.. 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 54 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ క్రమంలో కార్తీక్ శర్మ ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్‌పై సీఎస్‌కే తరఫున హాఫ్ సెంచరీ సాధించిన అత్యంత పిన్న వయస్కుడిగా కార్తీక్ నిలిచాడు. కార్తీక్ కేవలం 20 ఏళ్ల 6 రోజుల్లో ఈ ఫీట్‌ను సాధించాడు. ఓవరాల్‌గా ముంబైపై తక్కువ వయసులో 50కు పైగా పరుగులు చేసిన జాబితాలో కార్తీక్ మూడో స్థానంలో నిలిచాడు. తొలి రెండు స్థానాల్లో సంజూ శాంసన్, శుభ్‌మన్ గిల్ ఉన్నారు. కాగా గతేడాది జరిగిన మినీ వేలంలో కార్తీక్ శర్మను రూ.14 కోట్ల భారీ ధరకు సీఎస్‌కే కొనుగోలు చేసింది. అయితే సీజన్ ఆరంభ మ్యాచ్‌లలో అతడు రాణించకపోవడంతో ఫ్యాన్స్ విమర్శించారు. కానీ ఇప్పుడు తనలోని అసలైన ఆటను కార్తీక్ బయటపెట్టాడు.



## యశ్‌తో బోల్డ్ సీన్స్.. తొలగించాలంటూ హీరోయిన్ రిక్వెస్ట్!

కేజీయఫ్ 2 లాంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత కన్నడ స్టార్ యశ్ నటించిన పాన్ వరల్డ్ చిత్రం టాక్సిక్. గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మార్చిలోనే విడుదల కావాల్సింది. కానీ చివరి నిమిషంలో జూన్ 4వ తేదికి వాయిదా వేశారు. ఇప్పుడు జూన్‌లో కూడా ఈ చిత్రం విడుదల కావడం లేదు. సినిమా ఔట్‌పుట్ బాగా వచ్చిందని..ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. సినిమా ప్రమోషన్స్ కోసమే వాయిదా వేస్తున్నట్లు యశ్ ప్రకటించారు. కొత్త తేదిని త్వరలో ప్రకటించనున్నారు. ఇదిలా ఉంటే.. ఈ సినిమాకు సంబంధించి ఓ క్రేజీ గాసిప్ నెట్టింట వైరల్ అవుతుంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ.. చిత్రబృందానికి వింత విజ్ఞప్తి చేసిందట. షూటింగ్ సమయంలో కథ డిమాండ్ మేరకు యశ్, కియారాల మధ్య కొన్ని బోల్డ్ సీన్లు చిత్రీకరించారట. ఇలాంటి సన్నివేశాలు ఉంటాయని కియారాకి ముందే చెప్పారట. ఆమె అన్నింటికి ఒప్పుకొనే సినిమాకు సైన్ చేసిందట. ఇష్టంతోనే బోల్డ్ సీన్లు చేసినప్పటికీ.. ఫైనల్ కట్ చూసి ఇప్పుడు ఆమె అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. బోల్డ్ సీన్లు తెరపై మరింత ఘటూగా ఉన్నాయని..వాటిని అలాగే చూపిస్తే తన ఇమేజ్‌పై ప్రభావం పడుతుందని భయపడుతుందట. అందుకే వాటిని తొలగించడా లేదా నిడివి తగ్గించే ప్రయత్నం చేయమని దర్శకురాలికి రిక్వెస్ట్ చేసినట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే ఆయా సన్నివేశాలు కథకి చాలా కీలకమని..వాటిని తొలగిస్తే సినిమాలోని భావోద్వేగ తీవ్రత తగ్గుతుందని భావిస్తున్నారట. మరి కియారా రిక్వెస్ట్ మేరకు ఆ సీన్లను తొలగిస్తారా లేదా అలానే ఉంచుతారా అనేది తెలియాలంటే రిలీజ్ వరకు ఎదురు చూడాల్సిందే.

## గ్లామర్ పాత్రలకు బ్రేక్ .. శ్రీలీల కెరీర్‌లో కొత్త మలుపు

టాలీవుడ్‌లో తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల ఇప్పుడు తన కెరీర్‌లో కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. 'పెళ్లిసందడి' సినిమాతో అలరించిన ఆమె, అద్భుతమైన డాన్స్, ఆకట్టుకునే నటనతో యువతలో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. వరుసగా స్టార్ హీరోల సరసన నటిస్తూ కెరీర్ గ్రాఫ్‌ను వేగంగా పెంచుకున్నప్పటికీ, ఇటీవల ఆమె నటించిన కొన్ని భారీ సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయాయి. ఈ నేపథ్యంలో శ్రీలీల తన రూట్‌ను మార్చుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు గ్లామర్, కమర్షియల్ పాత్రలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన ఆమె, ఇకపై బలమైన కథాంశం ఉన్న సినిమాలపై దృష్టి పెట్టాలని భావిస్తోంది. ముఖ్యంగా కుటుంబ కథా చిత్రాలు, భావోద్వేగాలకు ప్రాధాన్యం ఉన్న పాత్రల్లో నటించాలని తన కోరికను వెల్లడించింది. ఇక ప్రస్తుతం ఈ యంగ్ హీరోయిన్ కోలీవుడ్‌పైనా ఫోకస్ పెంచింది. ఇప్పటికే 'పరాశక్తి' అనే తమిళ చిత్రంతో అక్కడి ప్రేక్షకులకు పరిచయమైన ఆమె, ఇప్పుడు ధనుష్ సరసన ఆయన 55వ చిత్రంలో నటిస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే బాలీవుడ్‌లో కూడా ఓ సినిమాతో బిజీగా ఉంది. అయితే తన కెరీర్ ప్రయాణంపై స్పందించిన శ్రీలీల, "వైవిధ్యభరితమైన పాత్రలే నటిగా నాలోని పూర్తి ప్రతిభను బయటకు తీస్తాయి. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కావడం ఇష్టం లేదు. ప్రేక్షకులకు గుర్తుండిపోయే పాత్రలు చేయాలనుకుంటున్నాను" అని పేర్కొంది. అందుకే ఇకపై కథల ఎంపికలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తానని తెలిపింది. శ్రీలీల చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఆమె తీసుకున్న ఈ కొత్త దిశలోని నిర్ణయం కెరీర్‌కు ఎంతవరకు సహాయపడుతుందో చూడాలి. అయితే నటిగా మరింత వైవిధ్యం చూపించాలని ఉన్న ఆమె తపనను అభిమానులు స్వాగతిస్తున్నారు.కాగా, శ్రీలీల చివరిగా పవన్ కళ్యాణ్ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రంలో నటించింది. ఈ సినిమా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది.



## పూజా కార్యక్రమాలతో మొదలైన గోపీచంద్ కొత్త సినిమా.. వి.వెంకట్ దర్శకత్వంలో భారీ ప్రాజెక్ట్!



యాక్షన్ హీరో గోపీచంద్ తన 34వ చిత్రాన్ని ఆదివారం నాడు పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. 'యాత్ర', 'ఆనందో బ్రహ్మ' వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన 70ఎఎ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా. యాక్షన్ కొరియోగ్రాఫర్‌గా ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వి.వెంకట్, ఒక గ్రిప్పింగ్ మరియు రూటెడ్ కథతో ఈ సినిమాను వెండితెరపై ఆవిష్కరించబోతున్నారు. ఇటీవల విడుదలైన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచింది. మండుతున్న ఆకాశం, ఒక కొండపై గంభీరంగా నిలబడిన బ్లాక్ పాంథర్ విజువల్స్ చూస్తుంటే, ఇది ఒక ఇంటెన్స్ మైథికల్ యాక్షన్ డ్రామా అని స్పష్టమవుతోంది. ఈ చిత్రానికి టాలీవుడ్ టాప్ టెక్నీషియన్స్ పనిచేస్తున్నారు. సామ్ సి.ఎస్ (ఝఎ జూ) సంగీతాన్ని అందిస్తుండగా, శామ్‌దత్ ఐఎస్‌సి ఛాయాగ్రహణం బాధ్యతలు చేపట్టారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, రామకృష్ణ-మౌనిక ప్రొడక్షన్ డిజైనర్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం గోపీచంద్ 'భరత వర్ష' అనే పీరియడ్ చిత్రంలో నటిస్తుండగా, ఆ సినిమా పూర్తయిన వెంటనే ఈ కొత్త ప్రాజెక్ట్ షూటింగ్ ప్రారంభం కానుంది.



## ఓటీటీకి డెకాయిట్ మూవీ..

అడివి శేష్ హీరోగా షానిల్ డియో తెరకెక్కించిన యాక్షన్ మూవీ 'డెకాయిట్'. సుప్రియ యార్లగడ్డ నిర్మించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. ఇక ఈ మూవీని ఏప్రిల్ 10న రిలీజ్ చేశారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ పరంగా ?అదరగొట్టింది. తొలిరోజే రూ. 15 కోట్లతో రికార్డ్ క్రియేట్ చేసింది. అంతేకాకుండా కేవలం మూడు రోజుల్లోనే రూ.34.77 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. తాజాగా ఈ మూవీ ఓటీటీ రిలీజ్ డేట్ వచ్చేసింది. ఈ చిత్రాన్ని మే 8వ తేదీ నుంచి స్ట్రీమింగ్ చేయనున్నారు. ?అమెజాన్ ప్రైమ్ వేదికగా ఈ సినిమా అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని అఫీషియల్‌గా ప్రకటించారు. ఈ మూవీ తెలుగుతో పాటు కన్నడ, మలయాళం, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. కాగా.. ఈ చిత్రంలో అనురాగ్ కశ్యప్, ప్రకాశ్ రాజ్, కామాక్షి భాస్కర్ల కీలక పాత్రల్లో నటించారు.

## బ్రేకప్ తర్వాత మళ్లీ ప్రేమలో పడ్డ అక్షరా సింగ్.. కానీ ప్రియుడి పేరు మాత్రం సీక్రెట్‌గానే..!

భోజ్‌పురి సినీ పరిశ్రమలో ఒకప్పుడు హాట్ టాపిక్‌గా నిలిచిన పవన్ సింగ్- అక్షరా సింగ్ ప్రేమకథ మరోసారి వార్తల్లో నిలిచింది. గతంలో ఈ ఇద్దరి రిలేషన్‌షిప్ పెద్ద చర్చకు దారితీసిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు బ్రేకప్ తర్వాత అక్షరా సింగ్ మళ్లీ ప్రేమలో పడినట్లు వెల్లడించడం ఆసక్తికరంగా మారింది. ఇటీవల ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో మాట్లాడిన అక్షరా సింగ్ తన లవ్ లైఫ్ గురించి ఓపెన్ అయ్యారు. "అవును, నేను ప్రస్తుతం ప్రేమలో ఉన్నాను" అని స్పష్టంగా చెప్పారు. అయితే ఆ ప్రేమ గురించి పూర్తి వివరాలు వెల్లడించడానికి ఇంకా సమయం ఉందని పేర్కొన్నారు. "ప్రేమ అనే పదంలోని మొదటి అక్షరం వద్దనే ఉన్నాను. పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాత మరిన్ని విషయాలు చెబుతాను" అంటూ ఆసక్తికరంగా స్పందించారు. గతంలో పవన్ సింగ్‌తో అక్షరా సింగ్ ప్రేమలో ఉన్నారని, ఇద్దరూ పెళ్లి చేసుకుంటారని కూడా ప్రచారం జరిగింది. కానీ 2018లో పవన్ సింగ్ జ్యోతి సింగ్‌ను వివాహం చేసుకోవడంతో వారి బంధం ముగిసింది. అనంతరం అక్షరా సింగ్ ఆయనపై పలు ఆరోపణలు చేయడం కూడా పెద్ద చర్చకు దారితీసింది. ఇప్పుడు మళ్లీ ప్రేమలో ఉన్నానని చెప్పినప్పటికీ, తన ప్రియుడి పేరును మాత్రం అక్షరా సింగ్ వెల్లడించలేదు. "పేరు చెప్పితే దిష్టి తగులుతుందేమో అనిపిస్తోంది" అంటూ చిరునవ్వుతో సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం తన ప్రేమను అర్థం చేసుకునే దశలో ఉన్నానని, భవిష్యత్తులో భాగస్వామి మనస్తత్వం తనకు సరిపోతుందా లేదా అన్నది తెలుసుకున్న తర్వాతే పెళ్లి గురించి ఆలోచిస్తానని ఆమె స్పష్టం చేశారు. మొత్తానికి, గత ప్రేమ విఫలమైనా ముందుకు సాగుతూ కొత్త జీవితాన్ని ఆహ్వానిస్తున్న అక్షరా సింగ్ నిర్ణయం అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. మరి ఈ అమ్మడు తన లవ్‌కి సంబంధించిన పూర్తి విషయాలు ఎప్పుడు బయట పెడుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



## ఓటీటీలోకి మలయాళం బ్లాక్ బస్టర్ 'భరతనాట్యం 2: మోహినియాట్టం'



మలయాళ చిత్ర పరిశ్రమలో సంచలనం సృష్టించిన బ్లాక్ బస్టర్ మూవీ 'భరతనాట్యం 2: మోహినియాట్టం' డిజిటల్ ప్రియుల ముందుకు వచ్చేస్తోంది. కృష్ణదాస్ మురళి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ డార్క్ కామెడీ థ్రిల్లర్, థియేటర్లలో భారీ వసూళ్లను సాధించడమే కాకుండా సుమారు రూ.40 కోట్ల కలెక్షన్లతో బాక్సాఫీస్ వద్ద విజేతగా నిలిచింది. ఇక థియేటర్‌లలో అలరించిన ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ వేదికగా మే 8వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక ప్రకటన వెలువడింది. సైజు కురుప్, సూరజ్ వెంజరమూడు, జగదీష్, వినయ్ ఫోర్ట్ వంటి హేమాహేమీలు నటించిన ఈ సినిమాలో రాపర్ బేబీ జీన్ కీలక పాత్రలో మెరిశారు. 2024లో వచ్చిన 'భారతనాట్యం' సినిమాకు ఇది సీక్వెల్. మొదటి భాగంలో భరతన్ నాయర్ కుటుంబం చుట్టూ ఉన్న రహస్యాలు, కుటుంబ గౌరవం కోసం వారు పడే ఇబ్బందులను చూపించారు. ఈ రెండో భాగం ఆ కథను మరింత ముందుకు తీసుకెళ్తుంది. భరతన్ నాయర్ మరణం తర్వాత అతని కుటుంబ సభ్యులు ఎదుర్కొనే చిత్రవిచిత్రమైన సంఘటనల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ముఖ్యంగా భరతన్ నాయర్ రెండో భార్య మరియు ఆమె పిల్లలు కథలోకి ప్రవేశించినప్పుడు అసలు గందరగోళం మొదలవుతుంది. కుటుంబ సభ్యులందరూ కలిసి తమ పూర్వీకుల ఊరికి వెళ్లాల్సి వస్తుంది. అక్కడ వారికి అనుకోని విధంగా కొన్ని వింతైన, అడపాదడపా భయపెట్టే సమస్యలు ఎదురవుతాయి. ఈ చిక్కుల నుంచి బయటపడటానికి వారు చేసే ప్రయత్నాలు, ఒకరినొకరు మోసం చేసుకోవడం, తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వంటివి సినిమాలో డార్క్ కామెడీ శైలిలో చూపించారు. అస్సలు ఊహించని పరిస్థితుల్లో ఒక నేరంలో ఇరుక్కుపోయిన ఈ కుటుంబం, తమ తెలివితేటలతో ఆ సమస్య నుండి ఎలా బయటపడింది? తమ మధ్య ఉన్న మనస్పర్థలను ఎలా పరిష్కరించుకుంది? అనేది ఈ సినిమా కథ. గత ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, విలక్షణమైన కథనంతో మలయాళ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. క్రైమ్ కామెడీ మరియు ఫ్యామిలీ డ్రామా కలయికతో రూపొందిన ఈ మూవీ ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ ద్వారా డిజిటల్ ప్రేక్షకులకు కూడా చేరువ కానుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com